దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States


CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666

సంపుటి : 24 | సంచిక : 35 | ది. 3-4-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# నూతన ఆవిష్కరణలకు ఏపీని వేదిక చేస్తాం

- వచ్చే 5 ఏళ్లలో 20 వేల స్టార్టప్‌ల స్థాపనే లక్ష్యం
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో భాగస్వాములుకండి - 'ఇంటికో ఎంట్రప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేయండి
- పారిశ్రామికవేత్తలు, మేధావులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు





**అమరావతి,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చిదిద్దేందుకు... 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

**నాటి సంస్కరణలతో సత్ఫలితాలు :** భారతీయులు దేశవిదేశాల్లో ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ హబ్ చేసినట్టుగానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే 'వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ ప్రొఫెషనల్' అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు.

**పీ4లో భాగస్వాములు అవ్వండి :** గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని... ఈసారి జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో ఉన్నత వర్గాలు, అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమేనని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. మీరందరూ కూడా సమాజంలో సమానతల కోసం, పేదరిక నిర్మూలనకు కదిలిరావాలని, అందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

**'ఇంటికో ఎంట్రప్రెన్యూర్' మంచి ఆలోచన :** 'వన్ ఫ్యామిలి-వన్ ఎంట్రప్రెన్యూర్', జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని... ముఖ్యమంత్రి ఆశయంపై సమావేశానికి హాజరైన పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు చేసి ఫస్ట్ బ్యాచ్ అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు, అలాగే అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కూడా తాము భాగస్వామి కావాలనుకుంటున్నామని చెప్పారు. విశాఖపట్నంలో జీఎంఆర్ ఐటీ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జీఎంఆర్ సంస్థల అధినేత జీఎంఆర్ అన్నారు.

**వచ్చే 5 ఏళ్లలో 20,000 స్టార్టప్‌లు :** వచ్చే ఐదేళ్లలో 20,000 స్టార్టప్‌లు ఏర్పాటు అయ్యేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం. దీంతో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయి. 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు వస్తాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి ఉంటుంది. దీనికి గ్రూపు లీడర్‌గా టాటా గ్రూపు ఉంటుంది. ఎల్ అండ్ టీ, ఎఎంఎన్ఎస్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. అమరావతి హబ్‌కు రాష్ట్రంలో 5 స్పోక్స్ అనుబంధంగా ఉంటాయి. స్పోక్స్ లీడ్ పార్టనర్లుగా అనంతపురానికి-జెఎస్‌డబ్ల్యు, తిరుపతికి-అదానీ గ్రూపు, విజయవాడకు-మేఘా గ్రూపు, రాజమహేంద్రవరానికి-గ్రీన్‌కో, విశాఖపట్నానికి-జీఎంఆర్ గ్రూపు వ్యవహరిస్తాయి.

# అసెంబ్లీ స్పీకర్ వ్యవహార శైలి అసంబంధం.. ప్రజాస్వామ్యం అభాసు పాలు కాకూడదు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీంకోర్టు సంచలనం



**హైదరాబాద్, ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వ్యవహరిస్తున్న తీరుపై అసహనం వ్యక్తం చేసింది. బుధవారం జరిగిన విచారణలో స్పీకర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, కోర్టులు స్పీకర్‌కు గడువు విధించడం సరికాదని వాదించారు. దీనికి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంటే కోర్టులు చూస్తూ ఉండాలా? గతంలో కోర్టు ధిక్కరణ కేసులో స్పీకర్‌ను కోర్టుకు పిలిచామన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంపై బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని వారు కోరారు. అయితే ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినా స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పిటిషనర్లు మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా ముకుల్ రోహత్గీ మాట్లాడుతూ స్పీకర్‌కు రాజ్యాంగం ప్రత్యేక అధికారాలు కల్పించిందని, ఆయన నిర్ణయం తీసుకున్న తర్వాతే న్యాయ సమీక్షకు అవకాశం ఉంటుందని వాదించారు. హైకోర్టు సింగిల్ బెంచ్ స్పీకర్‌కు గడువు విధించడం సరికాదని, డివిజన్ బెంచ్ తీర్పు సరైనదని ఆయన అన్నారు. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ వాదనలపై జస్టిస్ గవాయ్ తీవ్రంగా స్పందించారు. హైకోర్టు జోక్యం చేసుకోవద్దా అని ప్రశ్నించారు. రాజ్యాంగ పరిరక్షకులుగా న్యాయస్థానాలు వ్యవహరిస్తాయని, ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంటే సుప్రీంకోర్టు కూడా చేతులు కట్టుకుని చూస్తుండాలా అని నిలదీశారు. నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోతే కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా అని ప్రశ్నించిన జస్టిస్ గవాయ్ గతంలో కోర్టు ధిక్కరణ కేసులో స్పీకర్‌ను కోర్టుకు పిలిచామన్న విషయాన్ని గుర్తు చేశారు. సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా? అని ఆయన ప్రశ్నించారు. అయితే ఆ ఘటన ప్రత్యేకమైనదని రోహత్గీ బదులిచ్చారు. సుప్రీంకోర్టుకు న్యాయ సమీక్ష చేసే అధికారం ఉందని, ఫిరాయింపులపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని ఆయన వాదించారు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన వారంలోనే పిటిషన్ వేశారని, కనీసం ఆలోచించే అవకాశం కూడా ఇవ్వకుండా పిటిషన్లు దాఖలు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. స్పీకర్ తన విధులు నిర్వర్తిస్తున్నారని రోహత్గీ కోర్టుకు తెలిపారు. పిటిషనర్లు 2024 మార్చి 18న ఫిర్యాదు చేయగా, స్పీకర్ 2025 జనవరి 16న 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీ కార్యదర్శి తరఫున వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సమయం కోరడంతో తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. కాగా, గత విచారణలోనూ సుప్రీంకోర్టు స్పీకర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఫిరాయింపులను నిరోధించేందుకే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ఉందని, నిర్ణయం తీసుకోకపోతే ఆ షెడ్యూల్‌ను అపహాస్యం చేయడమేనని వ్యాఖ్యానించింది. దీంతో ఈ కేసులో సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు వెలువరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# మరో 15 రోజుల్లో ఎస్ ఎల్ బి సీ సహాయక చర్యలు పూర్తి

- పగలు రాత్రి తేడాలేకుండా సహాయక చర్యలు
- మృతుల కుటుంబాలకు త్వరలో నష్టపరిహారం
- రెండున్నర ఏళ్లలో ఈ కాలువ ద్వారా రైతులకు సాగునీరు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్/శ్రీశైలం,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ( ఎస్ .ఎల్. బి. సి) టన్నెల్‌లో జరిగిన ప్రమాదానికి సంబంధించి మరో 10 -15 రోజులలో సహాయక చర్యలు పూర్తవుతాయని, నల్గొండ - ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే కృష్ణానదీ జలాలు మరో రెండున్నర సంవత్సరాలలో అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు, ఎస్ .ఎల్. బి. సి టన్నెల్ ప్రమాదస్థలాన్ని పరిశీలించిన అనంతరం శ్రీశైలంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు టన్నెల్‌లో సహాయక చర్యలు వేగంగా సాగుతున్నాయని , మరో 105 -110 మీటర్ల మేర త్రవ్వకాలు పూర్తయితే సమస్య ఓ కొలిక్కి వస్తుందని తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 250 మీటర్ల మేర రాయి, బంకమన్ను కారణంగా అడ్డంకి ఏర్పడింది. గడచిన 40 రోజులుగా 700-800 మంది వివిధ సంస్థలకు చెందిన నిపుణులు పగలు రాత్రి అధికారుల పర్యవేక్షణలో పనిచేశారు. ప్రస్తుతం 550-560 మంది అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

దస్తావేజు పోయినది

విజయవాడ టౌన్, అజిత్‌సింగ్‌నగర్, డోరు నెం.42-64-15 కాపురస్తురాలు పఠాన్ మస్తాన్ గారి భార్య పఠాన్ రమీజా అను నాకు సంబంధించిన విజయవాడ జిల్లా రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ సెటిల్‌మెంటు దస్తావేజుకు రద్దు దస్తావేజు నెం.3622/2017 లోగడ వచ్చిన బుడమేరు వరదలలో కొట్టుకుపోయినది. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియ పరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగవరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9493730206, 9030555898

# రక్షణ రంగంలో పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయండి..

- ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన టి.జి భరత్ వినతి
- ప్రాజెక్టుల పురోగతిపై చర్చించిన మంత్రి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల పనులు చురుగ్గా కొనసాగించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై ఆయన చర్చించారు. పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని ఇరువురి మధ్య చర్చ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎన్నో ఏళ్ల నుండి ఉన్న అనుబంధాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారని చెప్పారు. ఇక ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటానని రాజ్ నాథ్ సింగ్ హామీ ఇచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు.

# టీడీపీతోనే యాదవుల ఉన్నతి

- మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, పార్థసారధి, రాంప్రసాద్ రెడ్డి









**విజయవాడ,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** టీడీపీతోనే యాదవుల ఉన్నతి సాధ్యమని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, సవిత, కొలుసు పార్థసారధి, రాంప్రసాద్ రెడ్డి స్పష్టంచేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నర్సింహాయాదవ్ సహా డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారధి, రాంప్రసాద్ రెడ్డితో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా అచ్చెన్నాయుడు.. యాదవ కార్పొరేషన్ పాలక వర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయపన మాట్లాడుతూ, అన్న ఎన్టీఆర్ రాకతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం లభించిందన్నారు. వెనుబడిన కులాలకు సీఎం చంద్రబాబునాయుడు మరింత ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అటు రాజకీయంగా, ఇటు సామాజికంగా బీసీలకు గుర్తింపు తీసుకొస్తున్నారన్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్‌గా గొల్ల నర్సింహయాదవ్ ఎంపిక సరైనదన్నారు. ఆయనెప్పుడూ పసుపు చొక్కాతోనే కనిపిస్తారన్నారు. సీఎం చంద్రబాబునాయుడికి అత్యంత సన్నిహితుడు నర్సింహయాదవ్ అని చెప్పారు.

**యాదవులను వ్యాపారులు చేస్తాం : మంత్రి సవిత**

యాదవులకు రాజకీయంగా, ఆర్థికంగా టీడీపీ ప్రభుత్వాలతోనే సాధ్యమని మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుత కేబినెట్ లో 8 మంది బీసీలను మంత్రులుగా సీఎం చంద్రబాబు అవకాశమిచ్చారన్నారు. వారిలో సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారధి యాదవ సామాజిక వర్గానికే చెందినవారన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను పల్లా శ్రీనివాస యాదవ్ కు అప్పగించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగానూ యాదవ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ను నియమించారన్నారు. యాదవులకు గొర్రెలు, మేకలు, గోవుల యూనిట్లు అందజేయడానికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. యాదవులను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించారన్నారు. ఊరిలోనే ఉండి పశువుల మేత ఆర్థికంగా లబ్ధి కలిగేలా పశుగ్రాసం సాగుతో పాటు పశువుల ధాణా కూడా అందజేసేలా చర్యలు తీసుంటున్నట్లు మంత్రి సవిత వివరించారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నర్సింహా యాదవ్ కు మంత్రి సవిత శుభాకాంక్షలు తెలిపారు.

**చంద్రబాబుతోనే బీసీలకు న్యాయం : మంత్రి పార్థసారధి**

సీఎం చంద్రబాబునాయుడితోనే బీసీలకు న్యాయం జరుగుతోందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. జగన్ అయిదేళ్ల పాలనలో వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కార్పొరేషన్ల పాలక వర్గాలకు నిధులు లేవు సరికదా...కూర్చీలు కూడా సమకూర్చలేదన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే జగన్ చూశారని మండిపడ్డారు. మరో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, టీడీపీలో కష్టపడే వారికి ప్రాధాన్యముంటుందని మరోసారి నిరూపితమైందన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, టీడీపీకి బీసీలు ఎప్పుడూ బ్యాక్ బోన్ గానే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ల నారాయణరావు, శాసనసభ్యులు ఏ శ్రీనివాసులు, శాసన మండలి సభ్యులు దువ్వాడ రామారావు, మాజీ కేంద్రమంత్రి, టీటీడీ మెంబర్ పనబాక లక్ష్మి, మాజీ మంత్రి పరస రత్నం, మాజీ ఎమ్మెల్యే టీటీడీ మెంబర్ జంగా కృష్ణమూర్తి, పొల్యూషన్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య, మాజీ శాసనసభ్యులు పగిడి మల్లయ్య, మరియు పలువు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు సీనియర్ కూటమి నాయకులు, బీసీ నాయకులు గురుమూర్తి, పాండురంగారావు, రొండీ కృష్ణ, వై నాగేశ్వరరావు, బుస గానిలక్ష్మయ్య, నూకాలమ్మ,,పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్, ఆవుల వీరశేఖర్, నమ్మి భాను ప్రకాష్, గోరిపర్తి శ్రీనివాస్ యాదవ్, టీటీడీ రామచంద్ర యాదవ్, తాళ్ల నాగరాజు, మరకత శ్రీను, జోగా బాలకృష్ణ,రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన యాదవులు,బి. సి.లుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ ను కలిసిన బొట్లా రామారావు



**తాడేపల్లి,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని రాష్ట్ర బీసీ నాయకులు బొట్లా రామారావు కలిసి భారతదేశ మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు, సంఘ సంస్కర్త మహాత్మా జోతిబా పూలే, సావిత్రిబాయి పూలే లకు "భారతరత్న" అవా ర్డులు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వా న్ని ఈ మేరకు వైఎస్సార్ కాంగ్రె స్ పార్టీ తరపున డిమాండ్ చేయాలని జగన్ ని కోరారు. ఈ విషయమై జగన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాస్తానని చెప్పారు. ఈ సందర్భంగా పలు బీసీ సమస్యలను బొట్లా జగన్ దృష్టి కి తీసుకు వెళ్లారు.

## ఎమ్మెల్సీ పేరాబత్తులకు మంత్రి సుభాష్ అభినందనలు



**కాకినాడ,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా ( కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థి) అత్యధిక మెజార్టీతో గెలిచి ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన పేరాబత్తుల రాజశేఖర్ ని అమరావతిలోని శాసనమండలి హాలులో కలిసి అభినందిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా శాసనమండలిలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పాలనపై,స్వర్ణాంధ్ర విజన్ సాధకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఎంతో నమ్మకంతో అత్యధిక మెజార్టీ అందించిన పట్టబద్రు లందరికీ ఈ సందర్భంగా మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి..






**ఆలమూరు,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** రాజమండ్రిలోని జాతీయ రహదారి లో అనుమానస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేయాలని మండల పాస్టర్స్ ఫెలోషిప్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వారి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన ఆలమూరులో కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అనుమానాలను కలిగిస్తున్న పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతుని రోడ్డు ప్రమాదంగా చూడకుండా అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఆయన చనిపోవడానికి గల కారణాలు కనిపెట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ మేరకు పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని తాసి ల్దార్ కేజే ప్రకాష్ బాబుకు ఆయన కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల పాస్టర్లు, సంఘ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు, చిన్నారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ యాక్షన్ ప్లాన్ స్వయం ఉపాధి సోపాన పథకం ఇంటర్వ్యూలు



**విస్సన్నపేట,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు ప్రత్యక్ష పర్యవేక్షణలో బీసీ యాక్షన్ ప్లాన్ స్వయం ఉపాధి సోపానం మరియు చంద్రన్న స్వయం ఉపాధి దరఖాస్తుల పరిశీలన సచివాలయాల ఉద్యోగుల సహకారంతో జరిగింది. మండలంలోని బ్యాంకర్స్ పాల్గొన్నారు అని గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ పరంగా సబ్సిడీ రుణం పొందిన గతంలో లోను డిఫాల్డర్స్ గా ఉన్న క్రెడిట్ స్కోరు లేకుండా ఎలిజిబులిటీ లేదని అనర్హులుగా గుర్తించబడతారని చెప్పినట్లు చెప్పారు బీసీ, ఈ బీసీ, కాపు మైనారిటీ కులాల దరఖాస్తుదారులు పాల్గొన్నారు. టిడిపి జనసేన బిజెపి నాయకులు హాజరయ్యారు. గత ప్రభుత్వ ఆయాంలో కార్పొరేషన్ల రుణాలు లేకపోవడం ప్రస్తుత కూటమి ప్రభుత్వం హయాంలో బీసీ యాక్షన్ ప్లాన్ ఆధ్వర్యంలో ఇతర సామాజిక వర్గాలకు కూడా ఆన్లైన్ దరఖాస్తులకు అవకాశం రావడంతో 1200 పైగా దరఖాస్తులు ఆన్లైన్ కాక 600కు పైగా మండల కేంద్రంలోని దరఖాస్తుదారులు హాజరయ్యారని గురువారం ఉదయం 10 గంటల నుండి మండలంలోని ఇతర గ్రామాల ప్రజానీకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని షామియానా కూలింగ్ వాటర్ కుర్చీలు అందుబాటులో ఉంచామని బీసీలు గా దరఖాస్తు చేయడంతో నాలుగు కౌంటర్లు అదనంగా ఏర్పాటు చేస్తున్నామని ఎంపీడీవో చెప్పారు.

# కేడీసీసీ బ్యాంక్ పదోన్నతుల వ్యవహారంలో ఫలించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కృషి

- ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కేడీసీసీ బ్యాంక్ సీఈఓ
- మాట నిలబెట్టుకున్నందుకు యార్లగడ్డను కలసి కృతజ్ఞతలు తెలిపిన కేడీసీసీ బ్యాంక్ ఉద్యోగులు
- కే.డి.సి.సి బ్యాంక్ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తా
- ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ-సీ కేటగిరీలకు చెందిన ఉద్యోగులకు పదోన్నతుల్లో అన్యాయం జరిగిందని, చీఫ్ మేనేజర్లుగా ప్రమోషన్లు ఇచ్చి తిరిగి రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గత జనవరి నెలలో కేడీసీసీ బ్యాంకు ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని బ్యాంకు ఎదురుగా నిరసన చేపట్టగా, స్పందించిన ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఉద్యోగులు నిరసన తెలుపుతున్న ప్రదేశానికి వెళ్లి వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదోన్నతుల వ్యవహారంపై ప్రభుత్వంతో చర్చించి తమ డిమాండ్లను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఉద్యోగులు యార్లగడ్డను నమ్మి నిరసన విరమింప చేశారు. ఆ మేరకు యార్లగడ్డ వెంకట్రావు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగుల సమస్యలను వివరించి పరిష్కరించవలసిందిగా సంబంధిత మంత్రివర్యులను కోరడం జరిగింది. కాగా రెండు రోజుల క్రితం ఎస్సీ, ఎస్టీ, బీసీ-సి కేటగిరీలకు చెందిన ఉద్యోగులకు చీఫ్ మేనేజర్లుగా ప్రమోషన్లు మంజూరు చేస్తూ కేడీసీసీ బ్యాంకు సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతులు పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన కేడీసీసీ బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సాయంత్రం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును



వారి క్యాంపు కార్యాలయంలో కలిసి తమ సమస్యల పట్ల స్పందించి, పోరాడి వారికి న్యాయం జరిగేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. కేడీసీసీ బ్యాంకు అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటానని ఎప్పుడు అవసరం వచ్చిన తనను సంప్రదించవచ్చని ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు తెలియజేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**మచిలీపట్నం,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** మచిలీపట్నం పరిదిలోని కానూరు గ్రామం లో కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ) గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా కానూరు పంచాయితీ 441 పెన్షన్స్ కు గాను రూ 20,05,000 పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ గత డిసెంబర్ నెలలో మరణించిన చెక్క ఏడుకొండలు (పెన్షన్ దారుడు) భార్య చెక్క లక్ష్మి కి వితంతు పెన్షన్ నూతనంగా మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.అయితే ఈ నూతన పెన్షన్ ఒక నెల ముందుగానే రావాల్సి ఉండగా ఎలక్షన్ కోడ్ రావటంతో నెల లేట్ అయిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కు ఆంధ్రప్రదేశ్ రాష్టం లో ప్రజల పట్ల ఎంతో బాధ్యతగా కూడిన పరిపాలన అందిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, బొమ్మిడి ఏడుకొండలు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఇంటికి స్మార్ట్ మీటర్ వద్దు, కరెంట్ ఛార్జిలు తగ్గించాలి

- ఇంటింటికి సిపిఎం పోస్టర్ క్యాంపెయిన్

**కాకినాడ,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** "మా ఇంటికి ప్రి పెయిడ్ స్మార్ట్ మీటర్ వద్దు", "కరెంట్ ఛార్జిలు తగ్గించాలి" పోస్టర్తో ఇంటింటికి సిపిఎం పార్టీ ప్రచార క్యాంపెయిన్లో భాగంగా పార్టీ రూరల్ కమిటి అధ్వర్యంలో ఇంద్రపాలెం అల్లూరి సీతారామరాజు సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కాకినాడ రూరల్ మండల నాయకులు చింతపల్లి అజయ్ కుమార్, చిట్టూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో 8 సార్లు విద్యుత్ ఛార్జిలను పెంచి ప్రజలపై భారాలు మోపారని గుర్తుచేశారు. అప్పుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బాదుడే బాధుడు అనే కార్యక్రమంతో వ్యతిరేకించారని, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలపై సర్దుబాటు ఛార్జిల బారాన్ని బాదుడే బాధుడును కొనసాగిస్తూన్నారని విమర్శించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల కూటమి ప్రభుత్వం మరలా అదనంగా ఆదానితో చేసుకున్న స్మార్ట్ మీటర్ల ఒప్పందంను అమలు చెయ్యడం వల్ల ప్రజలపై మరో పిడుగు వేస్తున్నారన్నారు. ఈ ప్రీ - పెయిడ్ స్మార్ట్ మీటర్ ధర సుమారు 12 వేల రూపాయల బారాన్ని కూడా ప్రజలపై మోపుతున్నారని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్ బిగించడం వల్ల టైం ఆఫ్ డే విధానం అమలు చేసి ప్రజలు ఎక్కువ విద్యుత్ ఉపయోగించే సమయంలో యూనిట్కు అదనంగా ఛార్జిలు వసూల్ చెయ్యనున్నారని తెలిపారు. ఈ విధానం ప్రజలకు మరింత విద్యుత్ భారం కానున్నదని, దీనిని అమలు చెయ్యకూడదని డిమాండ్ చేసారు. ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం



నాయకుడు లోకేష్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ను ఎవరి ఇంటికైనా బిగిస్తే పగలగొట్టమని పిలుపునిచ్చారని ఇప్పుడు ప్రజలు మీటర్లు పగల గొట్టలా ఉంచాలా అని ప్రశ్నించారు. ఆదానితో జగన్ ప్రభుత్వం చేసుకున్న అవినీతి ఒప్పందాన్ని రద్దు చెయ్యాలని డిమాండ్ చేసారు. అమెరికా అంతర్జాతీయ న్యాయస్థానంలో అవినీతి కేసు నమోదు చేసిన దీనిపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడక పోవడం, ఒప్పందాన్ని కొనసాగించడం దుర్మార్గమన్నారు. సెకితో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి ప్రజలపై విద్యుత్ భారలు ఉపశమహరించాలని కోరారు. ఏప్రిల్ నెల మొత్తం ఇంటింటికి తిరిగి స్మార్ట్ మీటర్లు పెట్టవ ద్దని, విద్యుత్ ఛార్జిలు తగ్గించాలని స్టిక్కర్ను ఇంటింటికి అతికించి రాష్ట్ర ప్రభుత్వంకు ప్రజలు నిరసన తెలపాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, టి రాజా, మంజన్, కిరణ్, త్రిమూర్తులు, రోహిత్, వినుత్, కిరణ్మయి, సత్యవతి, వాసంశెట్టి చంద్రావు, అంకం సుబ్రహ్మణ్యం, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దలను గౌరవించలేని విద్య వ్యర్థం

- విద్యార్థులతో వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ



**రాజానగరం,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని,పెద్దలను గౌరవించకుండా ఎంత ఉన్నత చదువులు చదివి అది వ్యర్థమే అని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లలో ప్రిన్సిపాల్ కార్యలయాలను, విభాగాలను, క్లాస్ రూమ్స్ ను, ల్యాబ్స్ ను వీసీ పరిశీలించారు. యూనివర్సిటీలోని టీచింగ్,నాన్ టీచింగ్ విద్యార్థుల హాజరు వివరాలు పరిశీలించారు. క్లాస్ రూమ్స్ ను పరిశీలించి విద్యార్థులతో మమేకం అయ్యారు.తాను వీసీగా కాకుండా అమ్మలాగ చెబుతున్నానని, వర్కు ను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ చక్కగా చదువుకోవాలని సూచించారు.సోషల్ మీడియా ప్రభావంతో తల్లిదండ్రులు,గురువుల మీద జోక్స్ వేయడం, వారి మాటను లెక్కచేయకుండా ప్రవర్తించడం నన్నయ యూనివర్సిటీ విద్యార్థులకు తగదని చెప్పారు. మీ భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే తల్లిదండ్రులను ప్రేమించాలని,వారి మాటకు విధేయత చూపించాలని హితవు పలికారు.మేము ఉన్నత చదువులు చదువుతున్నాం,మాకు టెక్నాలజీ తెలుసు మా పెద్దవాళ్ళకు ఏమి తెలియదు అనే చులకన భావం,పెద్దల మాటను గౌరవించకపోవడం మూర్ఖుల లక్షణం అన్నారు. అటువంటి వారు ఎంత గొప్ప చదువు చదివిని అది వ్యర్థమే అన్నారు. యూనివర్సిటీలో సీనియర్,జూనియర్ అనే భావనతో ఎవరైన ర్యాంగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని, అందరూ సహోదర భావంతో చక్కని వాతావరణంలో ఒకే కుటుంబంగా మెలగాలన్నారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపక సిబ్బంది కూడా విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించాలని, ముఖ్యంగా పరీక్షల సమయంలో తల్లిదండ్రులుగా గురువులు ఆదరించాలని సూచించారు.

## పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు సరైన నిర్ణయం తీసుకోండి.... కలెక్టర్ డీకే బాలాజీ..

**కృత్తివెన్ను,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో నెలకొన్న అపోహలను అవగాహన ద్వారా తొలగించి, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు బుధవారం సాయంత్రం పెడన నియోజకవర్గం లోని కృత్తివెన్ను మండలంలోని చిన్న పాండ్రాక, కెవిఆర్ నగర్, బంటుమిల్లి మండలంలోని తుమ్మిడి, ఆర్జావాని గూడెం, గ్రామాల్లో మండల పరిషత్ ప్రాథమిక



పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఒకే పాఠశాలలో 60 మంది పిల్లలు కనుక చదువుతూ ఉంటే ఆ పాఠశాలను మోడల్ ప్రాథమిక పాఠశాలగా తీర్చిదిద్దుతామన్నారు ప్రస్తుతం ఉన్న ప్రాథమిక పాఠశాలలో కేవలం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉంటున్నారని, వారిలో ఒక ఉపాధ్యాయుడు ఒకటి రెండు తరగతులకు, రెండో ఉపాధ్యాయుడు మూడు నాలుగు ఐదు తరగతులకు విద్యార్థులకు చదువుతున్నారన్నారు. మూడు, నాలుగు,5 తరగతి విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు రెండేసి గంటల చొప్పున మాత్రమే చదువు చెప్పగలుగుతున్నారని, అదే కనుక మోడల్ ప్రాథమిక పాఠశాలకు ఆ విద్యార్థులు వెళ్లగలిగితే అక్కడ ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు చదువు చెప్పే అవకాశం ఉందన్నారు. తద్వారా విద్యార్థులకు చదువులో గట్టి పునాది ఏర్పడుతుందన్నారు. పునాది సరిగా లేకపోతే ఉన్నత తరగతులకు వెళ్లే సమయంలో చాలా ఇబ్బందులు పడతారన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి మంచి జరిగేలా తల్లిదండ్రులు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఒకటి రెండు తరగతులు అదే పాఠశాలలో కొనసాగుతాయన్నారు. తుది నిర్ణయం వారిదేనని స్పష్టం చేస్తూ వారు వద్దనుకుంటే తరగతులు యధావిధిగా కొనసాగుతాయన్నారు. పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలబడాలంటే మెరుగైన విద్య చాలా అవసరం ఉందని, అందుకోసం ప్రభుత్వం ముఖ్యంగా ఆలోచించి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనే తలంపుతో మార్పులు చేయాలని తలంచిందన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి ఈ ఓ పివిజే రామారావు, తహసీల్దార్ పూర్ణ చంద్ర ఎంఈఓ బాల త్రిపుర సుందరి ఎంఈఓ 2 వెంకటేశ్వరరావువిద్యార్థులను తల్లిదండ్రులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** ఆంధ్ర పాలిటెక్నిక్ నందు నూతనంగా నిర్మించిన నూతన పరిపాలన భవనాన్ని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, శాసనమండలి సభ్యులు కర్రీ పద్మశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర పాలిటెక్నిక్ నందు సుమారు నాబోర్డు ఆర్.ఐ.డి.ఎఫ్. నిధులు రూ.4కోట్లతో నూతన పరిపాలన భవన నిర్మించడం జరిగిందని, గత తెలుగుదేశ ప్రభుత్వ హయంలో హాస్టల్ బిల్డింగ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టిగా గత ఐదేళ్ల పాలనలో వాటిని పూర్తి చేయలేకపోయారని, ఆంధ్ర పాలిటెక్నిక్ నందు కొన్ని బ్లాకులు శిధిలా వ్యవస్థకు చేరుకోవడం జరిగిందని, రాబోయే కాలంలో వాటి స్థానంలో నూతన భవనాలను నిర్మించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్య డైరెక్టర్ పద్మారావు, ప్రిన్సిపాల్ నల్లి జనార్ధన్ రావు, ప్రాంతీయ సంచాలకులు జే. సత్యనారాయణమూర్తి, ఆధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎల్ సి సోము వీర్రాజు కు హనుమాన్ జంక్షన్ లో ఘన స్వాగతం



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** బీజేపీ ఆంధ్రప్రదేశ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు,జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు బుదవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యునిగా ప్రమాణస్వీకారం చేసేందుకు భారీ ర్యాలీ తో రాజమండ్రి నుంచి అమరావతి సచివాలయం కు వెళ్తూ మార్గమధ్యమైన హనుమాన్ జంక్షన్ లో జిల్లా బిజెపి కార్యదర్శి సింగవరపు భాస్కర గణేష్ ఆధ్వర్యంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా దేవాలయ ఇ.ఓ, పీతాని తారకేశ్వరారావు పర్యవేక్షణలో దేవాలయ అర్చకులు పెద్దఎత్తున పూర్ణకుంబం తో స్వాగతం పలికారు.అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ సాంప్రదాయం ప్రకారం నూతన వస్త్రాలు బహూకరించి సన్మానించారు.ముందుగా సోము వీర్రాజు కు మేళతాళాలతో స్వాగతం పలికి నిలువెత్తు పూలదండ వేశారు.ఈ కార్యక్రమంలో ఇంకా బిజెపి జిల్లా అధ్యక్షులు గుత్తికొండ రాజా బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిరువోలు బుచ్చిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట మురళి, మండల పార్టీ అధ్యక్షులు కెల్లా చింతారావు, జింకా నాలాగామరాజు, తాడి సత్యనారాయణ, పాండురంగ వెంకటేశ్వరరావు, ఏలూరు రమణ , ఎదురువాడ శ్రీనివాసరావు, మరియు బీజేపీ నాయకులు,కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆయన కార్ల రాలీ విజయవాడ వెళ్ళింది.

## శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి



**విస్సన్నపేట,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గణపతి శంకు చక్ర శ్రీ సీతారామ లక్ష్మణ సహిత శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థా నం నందు ఆరవ తేదీ ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం రంగా రంగా వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలియజేశారు. స్వస్తిశ్రీ చంద్రమనేన శ్రీ విశ్వాస నామ సంవత్సర చైత్రమాస శుద్ధ నవమి అనగా ఆరవ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల ముప్పై తొమ్మిది నిమిషాలకు పునరావసు నక్షత్ర యుక్త వృషభ లగ్న పుష్కరాంశమునందు సీతమ్మ అమ్మవారికి రామయ్య తండ్రి కి చూసేవారికి చూడముచ్చటగా ముత్యాల పందిరిలో వేదపండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో మంగళ వాయిద్యాలతో నభూతో నభవిష్యతి అన్న చందంగా వేదమంత్రోచ్ఛారణల మధ్య శ్రీ సీతారామ స్వామి వార్ల కళ్యాణం జరుగును చెప్పారు. ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ ఆరు గంటలకు అభిషేకం అలంకరణ ఏడు గంటల 30 నిమిషాలకు గణపతి పూజ పుణ్యాహవాచనము జరుపుదామని కళ్యాణ అనంతరం స్వామివారి పానకం ప్రసాదాలు భక్తులకు అందజేయబడతాయని అనంతరం భక్తుల సహాయ సహకారాలతో అన్న ప్రసాద పంపిణీ నిర్వహించడం జరుగుతుందని మీడియా సమావేశంలో తెలియజేశారు.

## వైయస్ జగన్ ను కలిసిన నందిగామ వైసిపి శ్రేణులు



**నందిగామ,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన స్థానిక ప్రజాప్రతినిధుల ప్రత్యేక సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ,మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు కలిశారు.మార్చి నెలలో జరిగిన నంది గామ మండలం ఎంపీపీ ఉపఎన్నికలలో కూటమి కుట్ర రాజకీయాలకు ఎదురొడ్డి వైసీపీ జెండాని సగర్వంగా తలెత్తుకునేలా ఎంపీపీ పీఠాన్ని నిలబెట్టిన నందిగామ మండల ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధుల తో కలసి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని వారు కలిశారు.ఈ సమావేశంలో నందిగామ మండల ప్రజాప్రతినిధులను, నాయకులను జగన్మోహన్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో నందిగామ కు నూతనంగా ఎన్నికైన ఎంపీపీ పెసరమెల్లి రమాదేవి, మాజీ ఎంపీపీ అరగెల సుందరమ్మ, ఆకుల హనుమంతరావు, జడ్పిటిసి గాదెల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# దుండిగల్ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ భవనాలు

● వసూళ్ల దందాగా మారిన మున్సిపాలిటీ..? ● చైన్ మెన్ల లేక కలెక్షన్ల బ్రోకర్ల...కోట్లల్లో వసూళ్లు..! ● మున్సిపాలిటీ ఆదాయానికి భారీ గండి...!
● కర్త, కర్మ, క్రియ దుండిగల్ మున్సిపాలిటీ ఆ ఉన్నత అధికారేనా ...? ● సిడిఎంఏ కమిషనర్ వెంటనే స్పందించాలి..! ● విజిలెన్స్ విచారణ చేపట్టాలి...!



కొత్త భవనం కి సున్నం వేసి



గండి మైసమ్మ లాల్ బహదూర్ నగర్



పాత భవనం పై కొత్త నిర్మాణం



ఇంటి నెంబర్ 3-194/3 గండి మైసమ్మ





చర్చ్ గాగిల్లా పూర్

**దుండిగల్ ఏప్రిల్ 2, (వార్తాప్రభ)** : దుండిగల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో టౌన్ ప్లానింగ్ అధికార సహకారంతో అక్రమ భవనాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన దుండిగల్ మున్సిపల్ అధికారులు మాత్రం కలెక్షన్లకు ఎగబడుతున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ భవనాల దగ్గర లక్షల్లో వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దుండిగల్ మున్సిపల్ ఉన్నతాధికారి నుండి చైన్ మెన్ ల వరకు, అక్రమ భవనాల దగ్గర నిలువు దోపిడీ చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దొమ్మర పోచంపల్లి, గండి మైసమ్మ,, చర్చి గాగిల్లాపూర్ సమీపంలోని పలు కాలనీలలో అనుమతులకు విరుద్ధంగా విచ్చలివిడిగా అక్రమ భవనాలు కొనసాగుతూ ఉన్నాయి. ఈ విషయంపై స్థానిక ప్రజలు దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అక్రమ భవనాల పై చర్యలు తీసుకోవాలని వందలాది ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ, నోటీసులు మాత్రమే జారీ చేసి ఎలాంటి చర్యలు చేపట్టకుండా వారికి ఎలాంటి ఫిర్యాదులు అందలేదన్నట్లు వ్యవహరిస్తున్నారంటే వారికి ఏ స్థాయిలో ముడుపులు అందుతున్నాయో చెప్పవచ్చు, దుండిగల్ మున్సిపాలిటీ సర్కిల్ పరిధిలో వందలాది అక్రమ భవనాలు వెలుస్తున్న కూడా కలెక్షన్లు తప్ప యాక్షన్లు తీసుకోరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి అక్రమ భవనం దగ్గర గుట్టుచప్పుడు కాకుండా సెటిల్మెంట్లు చేసి అక్రమంగా వసూళ్లు చేస్తూ కోట్లల్లో సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని చెప్పవచ్చు, మరి కొన్ని విషయాల్లో కూడా వీరిపై ఆరోపణాలు వెలువెత్తుతున్నాయి మున్సిపల్ ఉన్నతాధికారి నుండి చైన్ మెన్ ల వరకు అది సరిపోకపోతే.. కొత్తగా అవుట్ సోర్స్ వాళ్లని తీసుకొని వచ్చి ఎక్కడ అక్రమ భవనాలు నిర్మిస్తున్నారో అక్రమ భవనాధారుల తో సెటిల్మెంట్లు మాట్లాడి గుట్టు చప్పుడు కాకుండా కోట్లలో వసూలు చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రత్యేకంగా టౌన్ ప్లాన్ అధికారులు తన అక్రమ ఆదాయం నుండి చైన్ మెన్ సిబ్బంది కి కొంత ముట్ట చెప్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇది నిజమేనా...? చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కలెక్షన్లకు ఎగపడుతున్నారా...? ఈ విషయంపై కమీషనర్ %�C% డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులకు తెలిసే జరుగుతుందా...? చైన్ మెన్ సిబ్బంది సెటిల్మెంట్లు చేసేలా ఎవరు సహకరిస్తున్నారు. అనేది ప్రశ్నార్థకంగా మారింది. మరి ఇలా జరుగుతుందని తెలిసి కూడా విజిలెన్స్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. వీరికి కూడా ఏమన్నా చేతులు తడుపుతున్నారా..? అనేది. ఆ భగవంతునికే తెలియాలని స్థానిక ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. మరి ఈ అక్రమ భవనాలకు అడ్డుకట్ట వేస్తారా...లేక ప్రజల ఫిర్యాదులను, వార్త కథనాలను పక్కన పెట్టి కళ్ళకు గంతలు కట్టుకుంటారా...? అనేది ఆ పై అధికారులకే తెలియాలి మరి, ఇప్పటికైనా దుండిగల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో జరుగుతున్న అక్రమ భవనాలపై తెలంగాణ ముఖ్యమంత్రి అడ్డుకట్ట వేసి దుండిగల్ మున్సిపల్ అధికారులకు బుద్ధి చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.

## 25 శాతం రాయితీతో ఖాళీ స్థలాలను రెగ్యులరైజ్ చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్



**తొర్రూర్ ఏప్రిల్ 2(వార్తా ప్రభ)** ఈనెల రెండో తేదీన ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రాయితీతో ఖాళీ స్థలాలను రెగ్యులరైజ్ చేసుకుని అవకాశం కల్పించిందని తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ స్థలం యాజమానులకు జి. ఓ. ఆర్టి. ఎన్ ఓ. 182. ఈనెల,2 న ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారు ఏప్రిల్ 30వరకు ఫీజులు చెల్లించి 25 శాతం రాయితీ పోంది ఖాళీ స్థలాలను రెగ్యులరైజ్ చేసుకోనేందుకు అవకాశం కల్పించినందును ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో కోరారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జి.వి రమణ....

**కరీంనగర్, ఏప్రిల్ 2(వార్తా ప్రభ** కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ లోని రేషన్ షాప్ నెంబర్ 106 లో బుధవారం రోజున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక బిజెపి నాయకులు జి వి రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయం నుండి నేటి వరకు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల ఉచిత రేషన్ అందిస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కిలో రేషన్ బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 40 ఖర్చుపెడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఐదు కిలోలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో మాత్రమే ఇస్తుందనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. అలాగే రేషన్ బియ్యం కోసం కేంద్రం నలభై రూపాయలు ఖర్చు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు ఖర్చు చేసి నేడు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సొమ్ముతో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలకు పోతూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.



## జైభీమ్, జై బాపు, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం





**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2, (వార్తాప్రభ)** : రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 7, 8,9 డివిజన్లలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు పని చేయాలని కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి తాము చేసిన పనులను ప్రజలకు వివరించడానికి ఉపయోగపడుతుందని, తద్వారా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిర, మధుసూదన్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రవి, నాని, వర్మ రాజు, రమేష్, మల్లికార్జున్, గంగాధర్, శ్రీనివాస్, విష్ణు, చిరంజీవి, వాసు, వీరబాబు, రఫాత్, హరియా నాయక్, రాజేందర్, రామ్ చందర్ నాయక్, సాయి, లోకనద్, మురళి కృష్ణ, అరవింద్, తిరుపతి రెడ్డి, రాజి రెడ్డి, మధు, భూపతి కుమార్, కోటేశ్వర్, రాధా, నవ్య, సురేందర్ రెడ్డి, రవీందర్, హరి బాబు, రఘు, సురేష్, చిన్న కుమార్ యాదవ్, శ్రీనివాస్, బాలాజీ, శ్రీ రామ్ రెడ్డి, తులసి దాస్, మౌళీశ్వర్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రుత్విక్, చింకు, నాగరాజు, జ్యోతి, విజయ్, మురళి, రామ, లక్ష్మణ్, హరీష్, గౌస్, శరత్, యశోద, గిరిజ కుమారి, హేమ రెడ్డి, సునీత, నగిన, కరుణ, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి వార్షిక బోనాల మహోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 2 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ లో గల శ్రీ శ్రీ శ్రీ విజయదుర్గా భవాని అమ్మవారి వార్షిక బోనాల మహో త్సవం కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్,గణేష్ ముదిరాజ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి,అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, పద్మారావు,మల్లేష్ గౌడ్,మల్లేష్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి,అశోక్, సత్తి కుమార్,శ్రీనివాస్,గోపాల్,కర్ణ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**దుండిగల్ ఏప్రిల్ 2, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని బుధవారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఈ నెల 6వ తేదీన పలు ప్రాంతాల్లో జరగబోయే శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## చలివేంద్రం ప్రారంభించిన త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల ఫౌండర్ గొల్లపూడి ప్రకాష్ రావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 2, (వార్తాప్రభ)** లక్ష్మీదేవిపల్లి,మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో సమాజ సేవలో ముందుండే త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంగళవారం లక్ష్మీదేవిపల్లి ఏరియాలో డైమండ్ సిమెంట్ షాప్ ప్రక్కన చలివేంద్రం చలివేంద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నానమ్మ చారిటబుల్ ట్రస్ట్ శ్రీ శే గొల్లపూడి వెంకటసుబ్బమ్మ వారి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ప్రజలకు మండుటెండలో బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు ముందుకొచ్చిన విద్యాసంస్థల వారికి పలువురు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, రాజ్యలక్ష్మి మోటార్స్ నూతక్కి సురేష్ కాట్రగడ్డ మురళి , ఆత్మ కమిటి డైరెక్టర్ శేషాద్రి వినోద్, వీరపనేని రామకృష్ణ, ఎలినేని శ్రీకాంత్, హనుమంతరావు, సూరపునేని వెంకటకృష్ణారావు, స్కూల్ ప్రిన్సిపల్ సురేష్, తదితరులు పాల్గొన్నారు

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### ప్రిన్సిపాల్ డాక్టర్ కె వనజ




**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 2, (వార్తాప్రభ)**కొత్తగూడెం ఏప్రిల్ 2 ( ) బంగారు భవిష్యత్తు ఉన్న యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె వనజ అన్నారు. శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ పోస్టర్ ను ఆమె బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యతని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడి యువకులు జీవితాలను నాశనం చేసుకోవద్దని, స్నేహితులు, తెల్సిన వారు ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటుపడితే వెంటనే దూరంగా ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానంలో స్థిరపడటం కోసం కృషి చేయాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలు, ఇతర ప్రాంతాలలో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారకుడదని హిత బోధ చేశారు. కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు యాంటీ డ్రగ్స్ మీద అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణచందర్రావు, కోఆర్డినేటర్ డాక్టర్ బి వెంకన్న, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ విద్యా ప్రవీణ, డాక్టర్ సుస్మిత రజిని, అనురాధ, అంజనాదేవి, డాక్టర్ సునీత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## బీజేపీ మల్టీస్టారర్ పొలిటికల్ ప్లాన్!

ఒకరికి మించి కథనాయకులు నటించే చిత్రాన్ని మల్టీస్టారర్ మూవీ అంటారు. అదే సంఖ్యలో కథా నాయకులు రాజకీయ నాయకులుగా చక్రం తిప్పితే.. డెఫినెట్ గా అది పొలిటికల్ మల్టీస్టారర్ గానే చెప్పాలి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో సినీ నటుల రాజకీయం బాగా పెరుగుతోంది. సినిమాలు, రాజకీయాలకు విడదీయలేని బంధం ఉన్నా, నటీనటులు ఎవరికి వారే తమ రాజకీయ మనుగడ కోసం ప్రయత్నిస్తూ వస్తున్నారు. అయితే ఇప్పుడు ఓ ఇద్దరు ప్రముఖ హీరోలతో దక్షిణ భారత్ లో తన రాజకీయ మనుగడను సుస్థిరం చేసుకోవాలని బీజేపీ ప్లాన్ చేస్తోందని చెబుతున్నారు. కమలనాథులు రచిస్తున్న ఈ పొలిటికల్ మల్టీస్టారర్ వ్యూహం రాజకీయంగా ఆసక్తిరేపుతోంది.దేశాన్ని 11 ఏళ్లుగా పాలిస్తున్న బీజేపీకి దక్షిణ భారతదేశంలో అనేక రాజకీయ సవాళ్లు ఎదురవుతున్నాయి. ప్రధానంగా దక్షిణాదికి చెందిన ఐదు ప్రధాన రాష్ట్రాల్లో కర్ణాటక, కేరళ మినహా మిగిలిన మూడు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉండటంతో కాషాయ పార్టీకి సానుకూలత ఎదురవ్వడంలేదు. ఏపీలో ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నా ఆ రాష్ట్రంలో బీజేపీ ఓటు బ్యాంకు కేవలం 0.6 శాతంగానే నమోదవుతూ వస్తోంది. కర్ణాటకలో బలమైన ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పటికీ అక్కడ బీజేపీకన్నా ఆ పార్టీ నేత యడియూరప్ప ఇమేజ్ పైనే ఆధారపడాల్సివస్తోందనే వాదన ఉంది.తెలంగాణలో బలపడేందుకు తీవ్ర పోరాటం చేస్తున్నా, అది ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాల్సివుంది. ఇక తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో బీజేపీ ప్రభావం పెద్దగా లేదనే ప్రచారం ఉంది. ఈ పరిస్థితుల్లో బీజేపీ దక్షిణాదిలో విస్తరించేందుకు ఇద్దరు ప్రముఖ హీరోలపై ఆధారపడాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. ఆ ఇద్దరూ ఇప్పటికే రాజకీయాల్లో ఉండటం, ఆయా రాష్ట్రాల్లో ప్రధాన నేతలుగా గుర్తింపు తెచ్చుకోవడంతో వారిని ఉపయోగించుకుని దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాల్లోనూ బీజేపీ పాగా వేయాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు.దక్షిణాదిలో బీజేపీ ఆశలు పెట్టుకున్న ఇద్దరు హీరోల్లో ఒకరు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాగా, మరొకరు తమిళనాడుకు చెందిన టీవీకే పార్టీ అధినేత దళపతి విజయ్. ప్రస్తుతం పవన్ బీజేపీ భాగస్వామిగా ఉన్నారు. ఆ పార్టీ సిద్ధాంతాలకు ప్రధాని మోదీకి గట్టి మద్దతు ప్రకటిస్తూ వస్తున్నారు. అయితే టీవీకే పార్టీ అధినేత విజయ్ మాత్రం బీజేపీతో టచ్ మీ నాట్ అనే ధోరణి అనుసరిస్తున్నారు. తమిళనాడులో అధికార డీఎంకేని ఓడించి ఆ స్థానాన్ని ఆక్రమించుకోవాలని ప్లాన్ చేస్తున్న టీవీకే పార్టీ ఎన్నికల్లో సొంతంగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతోంది. మరో ఏడాదిలో తమిళనాడు ఎన్నికలు జరగనుండగా, ప్రధాన పార్టీలు అన్నీ అప్పుడే రాజకీయ వ్యూహరచనలో జోరు చూపిస్తున్నారు.ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో ఘోర ఓటమిని మూటగట్టుకున్న అన్నా డీఎంకే పార్టీ వచ్చే ఎన్నికల నాటికల్లా బీజేపీ, టీవీకేతో పొత్తు పెట్టుకోవాలని భావిస్తోంది. గత ఎన్నికల్లో కేవలం 5 శాతం ఓట్ల వ్యత్యాసం అన్నా డీఎంకే ఓడిపోయిందనే విశ్లేషణలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల నాటికి ప్రధాన పార్టీలతో జట్టుకట్టి పోటీ చేస్తే ఓట్లు చీలిక లేకుండా చూసుకోవడమే కాకుండా, డీఎంకేని ఓడించవచ్చని అన్నాడీఎంకే వ్యూహంగా ఉంది. దీనికి బీజేపీ సహకారం కోరారు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి. అయితే బీజేపీ మాత్రం తమిళనాడులో టీవీకే పార్టీ కూడా కలిసివస్తే బాగుంటుందని ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం.ఇటు పవన్, అటు విజయ్ ద్వారా రాజకీయంగా ప్రయోజనం పొందాలని కమలనాథులు వ్యూహం రచిస్తున్నారు. రాష్ట్రాల్లో పవన్, విజయ్ కి సంపూర్ణ స్వేచ్ఛ ఇచ్చి, వారి మద్దతుతో ఎంపీ సీట్లు కొల్లగొట్టాలనేది బీజేపీ ఆలోచనగా చెబుతున్నారు. అంతేకాకుండా పవన్, విజయ్ సినీ గ్లామర్ వల్ల దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాల్లో పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేసుకోవాలని కమలదళం భావిస్తున్నట్లు చెబుతున్నారు. పవన్ ఆల్రెడీ లైనులోనే ఉన్నందున విజయ్ కోసం తీవ్ర మంత్రాంగం నడుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. టీవీకే-బీజేపీ చేతులు కలిపితే తమిళనాడులో కూడా బోణీ కొట్టొచ్చనేది బీజేపీ పెద్దల అంతరంగంగా చెబుతున్నారు. మరి వారి ప్రణాళిక ఎంతవరకు ఫలిస్తుందో చూడాల్సివుందని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## గర్భిణీ మహిళలలో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలి- డా " ఆశాలత

### విదేశీయులతో ఆసుపత్రి సిబ్బందికి అవగాహన సదస్సు



**మచిలిపట్నం ఏప్రిల్ 2, (వార్తాప్రభ)** సి సేఫ్ ప్రాజెక్టు పై మచిలీపట్నం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమం లో లండన్ కు చెందిన విదేశీయులు ఆసుపత్రి సిబ్బంది కి సి సేఫ్ పై అవగాహన కల్పించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆసుపత్రిలో శస్త్రచికిత్స డెలివరిలు ఎక్కువగా ఉండటంతో వాటిని తగ్గించడానికి సి సేఫ్ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో తెనాలిలో ప్రారంభించగా మంచి ఫలితాలు రావడంతో రాష్ట్రమంతటా అమలు పరచాలన్న ఉద్దేశంతో మచిలీపట్నం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ ఆశాలత మాట్లాడుతూ గర్భిణీ సమయంలో కొంతమంది మహిళలు జాతకాలు, ముహూర్తాలు అంటూ శస్త్రచికిత్స డెలివరీలకు పాల్పడుతున్నారని వాటిపై ప్రజల్లో ముఖ్యంగా మహిళలలో అవగాహన కల్పించాలని అన్నారు. గర్భిణీ మహిళలల్లో పౌష్టికాహారం తీసుకోవడం, రక్తహీనత లేకుండా చూసుకోవడం వల్ల ఆపరేషన్ డెలివరీ లను అరికట్టవచ్చు అన్నారు. గర్భిణీ స్త్రీలలో మానసిక రుగ్మతలను తగ్గించటం, శారీరక పరిపుష్టత ఎంతో ముఖ్యమన్నారు. గర్భిణీ స్త్రీలు, మహిళలు ,విద్యార్థులలో సి సేఫ్ పై పూర్తి అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో సి సేఫ్ ప్రోగ్రామ్ అడిషనల్ డైరెక్టర్ అనిల్, అసిస్టెంట్ సూపర్డెంట్ మండపాక శ్రీనివాస్, విదేశీయులు ఏమిటా ఫెర్నాండేస్, సైన్ జెంకిస్ ప్రోగ్రాం మేనేజర్ యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్హామ్,ఇంద్రజీత్ కౌర్, ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ %డ% డైరెక్టర్-మిడ్‌వైఫరీ ఫెర్నాండెజ్ ఫౌండేషన్, కావ్య కాంతం ప్రాజెక్ట్ అసిస్టెంట్ జి సి హెచ్ మచిలీపట్నం, తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి కన్స్ట్రక్షన్స్ అధినేత పెద్ది రమేష్ ది ఎంతో పెద్ద మనసు

### వెస్ట్ డివిజన్ ఏ సి పి దుర్గారావు






**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి)**వేసవిలో మండుటెండల బారిన పడి వడదెబ్బ తగలకుండా పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బాటసారులకు బాసటగా నిలుస్తున్న మీనాక్షి కన్స్ట్రక్షన్స్ అధినేత పెద్ది రమేష్ ది ఎంతో పెద్ద మనస్సు అని వెస్ట్ డివిజన్ ఏ సి పి దుర్గారావు అన్నారు. బుధవారం ఉదయం కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలో ఉన్న గద్ద బొమ్మ సెంటర్లో పెద్ది రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఏ సి పి దుర్గారావు చేతులు మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ది రమేష్ గత 15 ఏళ్ళుగా చేస్తున్న సేవలు కొనియాడారు. అలాగే వన్ టౌన్ పోలీసు స్టేషన్ సమీపంలో అమ్మ హోటల్ (బోడేమ్మ హోటల్) సెంటర్లో పెద్ది రమేష్ ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని వన్ టౌన్ సి ఐ గురు ప్రకాష్ ప్రారంభించారు.ఈ రెండు చోట్లా తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ రైటర్ దూదే శ్రీనివాసరావు, పెద్ది రమేష్ తో పాటుగా నల్లబిల్లి శ్రీనివాసరావు, నాగోతి శ్రీను, జక్కంపూడి శంకర్, కరుణం పార్థు, జవ్వాద గణేష్, తామాడ తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి స్వయంగా నిర్వహించిన ప్రజాదర్బార్ కు అనూహ్యస్పందన

**● ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన సమస్యలు తక్షణ పరిష్కారం కోసం చర్యలు.● నూజివీడు నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉంటా. ● . నూజివీడు నియోజకవర్గ ప్రజలకు పెద్ద పాలేరులా పనిచేస్తా.● - రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి..**



: ఆగిరిపల్లి, ఏప్రిల్ 02,(వార్త ప్రభ ). రాష్ట్ర మంత్రికొలుసు పార్థసారధి మానసిక పుత్రికైనా ప్రజాదర్బార్ ఆగిరిపల్లి మండలాభివృద్దాదికారి ఆఫీసు నందు బుధవారం నిర్వహించిన ప్రజా దర్భార్ కు విశేష స్పందన లభించింది., ప్రజా దర్భార్ కార్యక్రమంలో 113 అర్జీలు రాగా వాటిలో అధికంగా రెవెన్యూ, సివిల్, రైసు కార్డులు,భూ సమస్యలు అధికంగా రాగా అన్ని అర్జీలను స్వయంగా స్వీకరించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టిన రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఈ ప్రజా సమస్యల పరిస్కార వేదిక మధ్యాహ్నం మొదలై సాయంత్రం 7 గంటల వరకూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతీ ఒక్క అర్జీనీ స్వయంగా స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి తక్షణ పరిస్కారం కోసం ప్రభుత్వ అధికారులకు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. ఒక్కొక్కరూ ఇచ్చిన ప్రతీ అర్జీని స్వయంగా మంత్రి పరిశీలించి తక్షణ పరిస్కార చర్యలు చేపట్టిన మంత్రి కి సర్వత్రా ప్రజలు హర్షం కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు, నూజివీడు నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజల శ్రేయస్సు, మెరుగైన సేవలు అందించడం కోసం చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు అందరూ పాల్గొని ఎవరి బాధ్యతలు వారు సంక్రముగా నిర్వహించి విజయవంతం చేసారని వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ వేదికకు మండల నాయకులు కార్యకర్తలు కలిసి కట్టుకొని ప్రజలకు తెలియజేసి మండల ఆఫీసునకు పెద్ద ఎత్తున తరలి రావదానికి కృషి చేసిన అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు,ఇకనుండి ప్రతీ నెలా, ప్రజా దర్భార్ నిర్వహించడం జరుగునని, ప్రజా దర్భార్ నుండి స్వీకరించిన అర్జీలు, ప్రజల నుండి వచ్చిన ఎలాంటి సమస్యనైన ఓర్పు, సహనంతో జాగ్రత్తగా పరిశీలించి అధికారులతో చర్చించి తక్షణ చర్యలు చేపట్టాలని నియోజకవర్గ తెలుగుదేశం కూటమి నాయకులకు చూసించిన మంత్రి మాట్లాడుతూనేను పదవి చేపట్టిన రోజునుండి నూజివీడు నియోజక వర్గంలో ప్రజలు అనేక దీర్ఘకాలిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని గమనించా నని ముక్యంగా ల్యాండ్, రెవిన్యూ,సివిల్, ఫారెస్ట్,విద్యుత్, ఇతర సమస్యలు నాదృష్టికి వచ్చాయని దానికి పూర్తి పరిస్కార మార్గం చేపట్టాలనే ఆలోసనతో ఈ ప్రజా సమస్యల పరిస్కార వేదిక ఏర్పాటు చేశామని మంత్రి అన్నారు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన అధికారులు నాయకులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి బాధ్యతగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని మంత్రి అదేదించారు, ఇక నుండి ప్రభుత్వ అధికారులు అందరూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని దీన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా నాయకులు కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. నియోజకవర్గములో పలు గ్రామాల్లో ప్రజలు ల్యాండ్, సివిల్, క్రైమ్, ఉద్యోగ, వివిధ ప్రభుత్వ పథకాల సమస్యలు, రేషన్ కార్డు, పలు వ్యక్తిగత సమస్యలు నేను నియోజకవర్గ ములో ఎప్పుడు పర్యటించినా నా దృష్టికి వస్తున్నాయని వీటన్నింటికి తక్షణ పరిస్కారమే దేంగా పరిష్కర వేదికను ఏర్పాటు చేయాలనే మంచి ఆలోచనతో ఈ కార్యక్రమం రూపొందించానని మంత్రి అన్నారు,ఇకనుండి ఏ సమస్య వచ్చినా ప్రభుత్వ అధికారులు స్పందించక పోతే నన్ను నేరుగా కలిసి సమస్యను విన్నవించుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు,

## మీనాక్షి కన్స్ట్రక్షన్స్ అధినేత పెద్ది రమేష్ ప్రజా సేవలు ఆదర్శనీయం

### కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ చిన కొండలరావు






**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేసవి కాలం వచ్చిందంటే పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు గుర్తుకు వచ్చే వ్యక్తి పెద్ది రమేష్ అని ఆయన ప్రజా సేవలు ఆదర్శనీయమని కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ చిన కొండలరావు అన్నారు.వేసవిలో మండుటెండల్లో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన వీధుల్లో రాకపోకలు సాగిస్తున్న బాటసారులకు బాసటగా నిలుస్తున్న మీనాక్షి కన్స్ట్రక్షన్స్ అధినేత పెద్ది రమేష్ తమ స్టేషన్ ముందు చాలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల సి ఐ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం కొత్తపేట పోలీసు స్టేషన్ ముందు రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని సి ఐ కొండలరావు చేతులు మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ది రమేష్ చేస్తున్న సేవలు కొనియాడారు. తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది రమేష్ తో పాటుగా నల్లబిల్లి శ్రీనివాసరావు, నాగోతి శ్రీను, జక్కంపూడి శంకర్, కరుణం పార్థు, జవ్వాద గణేష్, తామాడ తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణి కి శ్రద్ధాంజలి ఘటించిన వైసీపీ నేతలు:



**రెడ్డిగూడెం ఏప్రిల్ 2, (వార్తాప్రభ)** :రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామానికి చెందిన నల్లిబోయిన శ్రావణి(22) కేన్సర్ బారిన పడి మృతి చెందినది. కాగా బుధవారం నాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి, రెడ్డిగూడెం వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైలవరం నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షుడు ఉయ్యూరు సత్యనారాయణరెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడిసె ప్రభాకర రెడ్డి శ్రావణి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అతి చిన్న వయసులోనే ఇలా మృతి చెందడం పట్ల వారు ఆవేదన చెందారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. శ్రావణి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మాజీ ఏఎంసి దారపనేని సారధ్యంలో దివాకర పురం కు తరలిన కోడిగుడ్లపాడు తెలుగు తమ్ముళ్లు



**కనిగిరి ఏప్రిల్ 2 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి మాజీ ఏఎంసీ దారపనేని చంద్రశేఖర్ సారధ్యంలో పామూరు మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు తెలుగు తమ్ముళ్లు దివాకరపురం తరలి వెళ్లారు. కరువు పీడిత, వలస బతుకులకు నిలయమైన కనిగిరి నియోజకవర్గంలో ఎడారిలో ఒయాసిస్ లా కీలకమైన పారిశ్రామిక అభివృద్ధికి అభివృద్ధి ప్రధాత కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషితో పునాది వేసేందుకు బుధవారం మాన్యశ్రీ నారా లోకేష్ బాబు, రిలయన్స్ అధినేతలు బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య బ్రదర్స్,టిడిపి సీనియర్ నాయకులు అద్దంకి బాలనాగయ్య, తిరుపాలు, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, మానం రంజిత్ బ్రదర్స్, తిరి వీధి చిన్న చెన్నయ్య, జంగిటి నాగయ్య, నూతంగి ఆదినారాయణ, బండారు వెంకయ్య, ఆలూరి రామయ్య, ఇర్ల చిర్రయ్య బ్రదర్స్, తాళ్లూరి పాములయ్య బ్రదర్స్, యేసు పోగు నాగయ్య బ్రదర్స్, తాళ్లూరి కన్నయ్య సన్స్, పెద్దన్న, చెనికల శ్రీనివాసులు, నాగేశ్వరరావు, పుల్లయ్య, చల కుర్తి నాగయ్య, ఇండ్ల చెరువు లక్ష్మయ్య, తదితర తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

## బండ్రెడ్డి రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి నాదెండ్ల మనోహర్



**మచిలిపట్నం ఏప్రిల్ 2, (వార్తాప్రభ)** మచిలీపట్నం జనసేన పార్లమెంట్ ఇంచార్జి బండ్రెడ్డి రామకృష్ణ తండ్రి బండ్రెడ్డి రామారావు ఇటీవల మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించిన పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్. మొదటగా మంత్రి బండ్రెడ్డి రామారావు చిత్రపటానికి పూలదండవేసి ఘనంగా నివాళు లర్పించారు.గురువారం బండ్రెడ్డి రామారావు సంస్మరణ ను పురస్కరించుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. రామారావు భౌతికంగా మనతో లేకపోయినా మానసికంగా ఆయన జ్ఞాపకాలు కుటుంబ సభ్యులకి చిరకాలం నిలిచిపోతాయని అన్నారు.

## ఉత్సాహంగా ఉట్ల పరుష కార్యక్రమం

**నార్పల: ఏప్రిల్ 2, (వార్తాప్రభ)** ఉట్ల పరుష కార్యక్రమంలో అద్భుతమైన సన్నివేశం చోటుచేసుకుంది. నార్పల మండల కేంద్రంలో తిక్కయ్య స్వామి 101 ఆరాధన మహోత్సవం సందర్భంగా ఉట్ల పరుష కార్యక్రమం బుధవారం కన్నుల పండుగ జరుగుతోంది. ఉట్ల మాను ఎక్కుతున్న వారికి ఓ చిన్నారి హ్యాండ్ కిస్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపింది. మరోవైపు ఉట్ల పరుషను తిలకించేందుకు భక్తులు విశేషంగా హాజరై చుట్టుపక్కల మిద్దెలపై నుంచి కార్యక్రమాన్ని తిలకించారు.

IN THE COURT OF THE
VII ADDITIONAL CIVIL JUDGE
(SENIOR DIVISION)
AT VIJAYAWADA
E.P. No. 9/2024
IN
O.S. No. 89/2022
Between :-
Musiboina Siva Parvathi
... Decree Holder
And
Popuri Vijaya Lakshmi
... Judgment Debtor
To
Popuri Vijaya Lakshmi,
W/o. Shaik Basha,
R/o. D.No. 18-8-4, 5th Line,
Kedareswara Pet,
Vijayawada - 520 003
Please take notice that the above named Decree Holder got filed the above numbered Execution Petition against You seeking Sale of E.P. Schedule Property and the same stands posted to 15-04-2025 for your appearance.
Therefore, you are hereby directed by this notice to appear before this Court on the above said Date at 10-30 A.M., in Person or through Your Advocate to answer the said Execution Petition. Else, the matter will be decided in your absence.
(BY OREDER OF THE COURT)
Sd/-. GOLI NARASIMHA RAO
GOLI RAMA DEVI
ADVOCATES
D.No. 32-13/1-3, ANJAIAH STREET, NEAR SIVALAYAM, MOGALRAJPURAM, VIJAYAWADA-10.
02-04-2025

## త్యాగమూర్తి తల్లి



ఆనందం మాయము
అమ్మ ఉన్న కళకళ
తారల్లా మిలమిల
దూరమైతే గనుక
కుటుంబమే విలవిల
ఘనం అమ్మ స్థానము
పూరింప అసాధ్యము
చెంత ఉన్నప్పుడే
చూసుకొనుట ధర్మము
ప్రేమకు ప్రతిరూపము
తల్లి ఇంట దీపము
వ్రాయ లేరు ఎవరూ
ఆమె చూపు త్యాగము
తల్లి లేని లోకము
తల్లడిల్లు సతతము
ఆమె లేక శూన్యము

-గద్వాల సోమన్న
,ఎమ్మిగనూరు

## నార్పలలో 10వ తరగతి విద్యార్థులకు ఉచిత శిక్షణ

**నార్పల ఏప్రిల్ 2:(వార్తా ప్రభ ప్రతినిధి)**నార్పల మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్ ఎంట్రన్స్ రాయబోయే అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు, ఆ కళాశాల ప్రిన్సిపాల్ డేవిడ్ బుధవారం తెలిపారు.

## 16 నుంచి కెబిఎన్ లో వేసవి ఉచిత శిక్షణ తరగతులు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 2:(వార్తా ప్రభ ప్రతినిధి)**కెబిఎన్ కళాశాల యుజిసి ఉమెన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ నుంచి మహిళలు, విద్యార్థుల కోసం ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు చెప్పారు. బుధవారం కళాశాలలో శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి కాలాన్ని సద్వినియోగం చేసుకుని, తమ సృజనాత్మక నైపుణ్యాలను పెంచుకునేందుకు ఈ తరగతులు తోడ్పడుతాయన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా 19 సంవత్సరాలుగా ఈ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలకు కంప్యూటర్ అప్లికేషన్స్, డిటిపి, బ్యూటీషియన్, మగ్గం వర్క్, కార్టూనింగ్, మెహెంది డిజైన్స్, జుంబా డ్యాన్స్, ఫ్రెంచ్ లాంగ్వేజ్ అంశాల్లో శిక్షణ ఇస్తామన్నారు. విద్యార్థులకు వేదిక్ మ్యాథ్స్, జుంబా డ్యాన్స్, వెస్టర్న్ డ్యాన్స్, ఫ్రెంచ్ లాంగ్వేజ్, స్పోకెన్ ఇంగ్లిష్, స్పోకెన్ హిందీ, కంప్యూటర్ బేసిక్స్, పేపర్ క్రాఫ్ట్ అంశాల్లో శిక్షణ ఇస్తామన్నారు. హిందూ హై స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఇప్పటిదాకా సుమారు 2 వేల మంది మహిళలు శిక్షణ పొంది, సొంతంగా వృత్తులు నిర్వహించుని, ఆర్థికంగా నిలబడే స్థాయికి ఎదిగారన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా తమ కళాశాల యుజిసి స్టడీ సెంటర్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితమని, వివరాలకు 7416926563, 9030766090 నంబరులో సంప్రదించాలని కోరారు. స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ వి.శ్రీదేవి, సభ్యులు వనమాదేవి, గౌతమీదేవి పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు సైనికుడు కామ్రేడ్ అంజిరెడ్డి ఇక లేరు.

ఆయన భౌతిక కాయాన్ని సందర్శించిన సీపీఐ నాయకులు



విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి) సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కామ్రేడ్ శీలం అంజిరెడ్డి (78) ఆకస్మిక మృతి చెందారు. 1976 సంవత్సరంలో పార్టీ లో చేరిన అంజిరెడ్డి పార్టీ నిర్వహించిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనీ విస్తరణకు తన వంతు కృషి చేశారు,వృత్తి రీత్యా మిల్క్ ప్రాజెక్ట్ లో మార్కెటింగ్ సేల్స్ సూపర్వైజర్ గా పని చేశారు.కృష్ణ మిల్క్ యూనియన్ లో ఆంధ్రప్రదేశ్ డైరీ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పదవిలో కొనసాగారు. కార్మికులకు తలలో నాలుక లాగా ఉండే అంజిరెడ్డి కార్మికుల సమస్యలపై స్పందించి మంచిగా పనిచేయడం తో కార్మికులకు మరింత చేరువయ్యారు,ఉద్యోగ పదవీ విరమణ అనంతరం సుమారు రూ 60,000 పెన్షన్ తీసుకుంటున్న అప్పటికి,పార్టీ సాహిత్యం పట్ల అంకితభావంతో పార్టీ దినపత్రికైన విశాలాంధ్ర పత్రికను విద్యాధరపురం, భవానిపురం ప్రాంతాలలో 60 సంవత్సరాల వయసులో కూడా సైకిల్ పై ఇంటింటికి పంపిణీ చేసేవారని సీపీఐ నాయకులు ఆయన సేవలు నెమరు వేసుకొన్నారు. కళారూపాలపై మక్కువతో ప్రజానాట్యమండలి లో కూడా పనిచేశారు,రాజకీయాలలో కుటుంబంలోని వ్యక్తులు ఒకరు ఒక పార్టీలో ఉంటున్న రోజులలో అంజిరెడ్డి ఇద్దరు కుమారులు ఏఐఎస్ఎఫ్ లో పనిచేశారు, దురదృష్టవశాత్తు ఇటీవల వారు మరణించారు,పెద్ద కోడలు శంకరమ్మ పాత మూడో డివిజన్ లో పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చవిచూశారు,అంజిరెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి,కార్మిక వర్గానికి తీరని లోటు,ఈయన మరణ వార్త తెలియగానే 45 వ,డివిజన్ లోని కబేలా సెంటర్ లోని అంజిరెడ్డి స్వగృహం వద్ద నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు భౌతిక కాయం పై పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లి విల్సన్,ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి దోనేపూడి శంకర్,నగర పార్టీ సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు,కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప,మూలి సాంబశివరావు,పంచదార్ల దుర్గాంబ,కార్య వర్గ సభ్యులు ఓర్సు భారతి,బుద్దే రాజా,సింగరాజు సాంబశివరావు, నాయకులు కుర్రా శివకుమార్,ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్ పిచ్చయ్య,నగర అధ్యక్షులు ఎస్ కే నజీర్,పార్టీ నాయకులు ఎస్. వెంకట నారాయణ,బురా రామకృష్ణ, ఆకుల ఏసు, బాపనపల్లి వీరాంజనేయులు, రవి, యర్రసాని జోసఫ్,ఏ వి రంగారావు, కొండ,పి.రాణి, పి.తవుడమ్మ.తదితరులు ఆయనకు అంజలి ఘటించారు.

## ఎమ్మెల్యే వసంత కు శ్రీ షిరిడి సాయిబాబా నూతన విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ ఆహ్వానం

### ఈనెల 13 న కొండపల్లి 'బి' కాలనీ వద్ద వైభవంగా సాయిబాబా పాల రాత్రి శిలా విగ్రహ ప్రతిష్ట



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 02 (వార్తా ప్రభా ప్రతినిధి):కొండపల్లి 'బి' కాలనీ వద్ద నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ షిరిడి సాయినాథుని గుడి లో నూతన పాలరాతి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు ఈనెల 11 నుండి 13 వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఏప్రిల్ 13న విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి రావలసిందిగా మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు ఆహ్వాన శుభపత్రిక అందజేశారు ఆలయ కమిటీ సభ్యులు. శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రిక అందించారు కమిటీ సభ్యులు. ఎన్నో ఏళ్ల నుండి కొండపల్లి సాయిబాబా భక్తులు ఎదురు చూస్తున్న గుడి నిర్మాణం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చొరవ తో త్వరలో సాకారం కానుంది.ఈ సందర్భంగా వసంత కృష్ణ ప్రసాద్ కమిటీ సభ్యులతో తప్పక హాజరవుతానని, సాయినాథుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అడపా,వెంకయ్య నాయుడు, గుడి కమిటీ సభ్యులు పామర్తి.రాంబాబు కోనంకి, రవి, మాజేటి. జవహర్ లాలు, బాలు, బుల్లి రామయ్య, నాగమణి, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

## అత్యుత్తమ సేవలు అందించిన కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు

### కేంద్ర మంత్రి నుంచి పురస్కారం అందుకున్న చైర్పర్సన్ గీతాంజలి శర్మ, సీఈవో శ్యామ్ మనోహర్



మచిలిపట్నం ఏప్రిల్ 2, (వార్తాప్రభ) కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు 2024- 25 ప్రగతిని సహకార బ్యాంక్ చైర్ పర్సన్ గీతాంజలి శర్మ వెల్లడించారు. సహకార బ్యాంకు షేర్ క్యాపిటల్ 393.78 కోట్ల నుండి 418.50 కోట్లకు పెరిగిందని తెలిపారు. డిపాజిట్లు 3094.40 కోట్ల నుండి 3265.20 కోట్లకు 170.79 నికరంగా పెరిగిందని, బృణాలు 7955.42 కోట్ల నుండి 8041.94 కోట్లు అనగా 86.52 కోట్లకు పెరిగాయి. బ్యాంకు వ్యాపారం 11049.82 కోట్ల నుండి 11307.14 కోట్లకు అనగా 257.32 కోట్లు పెరిగిందని గీతాంజలి శర్మ వివరించారు. ప్రాఫిట్ బి ఫర్ టాక్స్ 99.27 కోట్లు ఆర్జించింది. నాన్ పెర్ఫార్మింగ్ బ్యాంకింగ్ పాత బకాయన వసూలు చేయడంతో (యన్పి ఏ) 2.65శాతం నుండి 2.46 శాతం కు తగ్గించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో బ్యాంకుకు అనుబంధంగా ఉన్న 425 ప్రాథమిక సహకార సంఘాల ల కార్యాలయాలను కంప్యూటరీకరణ చేశారని, ఇప్పటికీ314 సంఘాలలో 74 శాతం కంప్యూటరీకరణ పూర్తయింది. నూతనంగా 66 మంది స్టాఫ్ అసిస్టెంట్లను నియమకాలకు చేపట్టడానికి నిర్ణయించారు. ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఐబీపీఎస్ రాత పరీక్షలను త్వరలోనే నిర్వహిస్తామని అన్నారు. 26.11.2024 ఢిల్లీలో జరిగిన నాగ్స్కోబ్ ఉత్తమ పనితీరు ఘనపరిచినందుకుగాను కేంద్ర హెూం శాఖ, సహకార శాఖ మాత్యులు అమిత్ షా నుండి పురస్కారమును అందుకున్నారు. ప్రతి సంవత్సరం బ్యాంకు తమ లాభాల నుండి 6 శాతం డివిడెంట్ ను షేర్ హెూల్డర్లకు ఇస్తున్నామని కృష్ణాజిల్లా సహకార బ్యాంకు చైర్పర్సన్, కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

వేములవాడ, ఏప్రిల్ 2, (వార్తాప్రభ) వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామంలో మృతి చెందిన రిటైర్డ్ టీచర్ గోలి దేవేందర్ రెడ్డ, ఎదురుగట్లలో న పొన్నం లత, వేములవాడ పట్టణంలోని శాత్రాజుపల్లెలో మరణించిన గుడిసె(తుమ్మల్ల) చిన్న ఎల్లయ్య ఇటీవల మృతి చెందారు. బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి బుధవారం మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలిపారు. ఆయన వెంట పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, వైస్ చైర్మన్ వెల్మ బాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, మాజీ ఉప సర్పంచుల్,ప్రశాంత్, పున్నమయ్య,కుమార్ తదితరులు ఉన్నారు

# వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఆర్థిక వ్యవస్థ నాశనం.. మంత్రి నారాయణ

● అప్పులు తీర్చడానికే కష్టంగా మారిన బడ్జెట్ ● విజయవాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని మెరుగుపరుస్తాం. ● పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి కోసం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తా. ● సుజనా మిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి నారాయణ ..





విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడలోని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరితో కలిసి ఆయన భవానిపురంలో సుజన మిత్ర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సుజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో డివిజన్ కోఆర్డినేటర్లను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునే వ్యవస్థను రూపొందించారు.. సుజనా మిత్ర లకు ఇచ్చిన ఎలక్ట్రిక్ బైకులను ఎమ్మెల్యే సుజనా కూటమినేతలతో కలిసి మంత్రి నారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుజన చౌదరి తనకు మంచి స్నేహితుడని ఇద్దరం కలిసి అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేశామన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సుజనాకి అపారమైన అనుభవం ఉందని, ప్రజాసేవకే ఆయన నిత్యం తపిస్తారని చెప్పారు. 2014-19 మధ్య పురపాలక శాఖకు బడ్జెట్ ఉండేదన్న మంత్రి నారాయణ ఇప్పుడు మాత్రం గత ప్రభుత్వం తీసుకున్న లోన్లు అప్పులు కట్టడానికి బడ్జెట్ సరిపోతుందన్నారు. 2019 లో ఏఐఐబి నుంచి 5380 కోట్ల నిధులు తీసుకొచ్చామని, కానీ గత ప్రభుత్వం మ్యాచింగ్ ఫండ్స్ ఇవ్వకపోవడం వల్ల ఆ నిధుల విడుదల నిలిచిపోయిందనీ గుర్తుచేశారు. గత ప్రభుత్వం నిధులు ఇచ్చి ఉంటే ప్రతి ఇంటికి మనిషికి 135లీటర్ల నీరందించే అవకాశం కలిగి ఉండేదన్నారు. మళ్ళీ సీఎం చంద్రబాబు చొరవతో నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. .విజయవాడ పశ్చిమ అభివృద్ధికి తన వంతు సహకారం పూర్తిగా అందిస్తానని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సుజనా మిత్ర ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.. ప్రజలు, ప్రజా ప్రతినిధుల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు..సుజనా మిత్రల కు సుజనా ఫౌండేషన్ ద్వారా ఎలక్ట్రిక్ స్కూటర్లను అంద చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజా ప్రతినిధులు కులమతాలకతీతంగా నిస్వార్థంగా ప్రజాసేవచేసి పదవులకు వన్నె తేవాలని పిలుపు నిచ్చారు..భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో సుజనా మిత్ర కార్యక్రమం ఆవిష్కరణ కార్యక్రమానికి మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు వంగవీటి రాధాకృష్ణ , సామినేని ఉదయభాను, నాగుల్ మీరా, ఎమ్ ఎస్ బేగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని , అందరి సమన్వయం తో కలసికట్టుగా ముందుకు వెళ్దామని అన్నారు. తాను పేరుకు మాత్రమే ఎమ్మెల్యేనని ప్రజలకు మాత్రం సేవకుడిగా ఉంటానని, అవినీతిరహిత పాలన అందిస్తూ ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు.పశ్చిమ నియోజకవర్గంలో చందాలు, దందా లకు తావు లేకుండా పాలన సాగిస్తున్నామన్నారు..సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశ్చిమంలోని 22 డివిజన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టానన్నారు . అందులో భాగంగానే మొదటిగా మూడు దశల్లో డెవలప్మెంట్ ఫోరం లను ఏర్పాటు చేశామన్నారు.. నియోజకవర్గం, జోన్, డివిజన్ ప్రాతిపదికగా ఈ ఫోరం లను ఏర్పాటు చేశానని వివరించారు. ఫోరం లకు, ప్రజలకు అనుసంధానంగా సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుజనా మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు న్యాయబద్ధంగా వ్యవహరించాలన్నారు. అసాంఘిక శక్తులను ఉపేక్షించకుండా డ్రగ్స్, గంజాయి వంటి వాటి మీద ఉక్కు పాదం మోపాలన్నారు. పైరవీలకు స్వస్తి పలుకుతూ రాజకీయాలకు కులమతాలకతీతంగా నియోజవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఆర్థిక విధ్వంసంతో పాటు అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. అభివృద్ధిలో వెనుకబడిన పశ్చిమ నియోజకవర్గాన్ని గాడిన పెట్టడానికి మేధ దానం, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు, వైద్యులు, శ్రమదానం,చేసి అభివృద్ధికి సహకరించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రజలందరి భాగస్వామ్యంతో పశ్చిమాన్ని అభివృద్ధి చేస్తానని సుజనా హామీ ఇచ్చారు. సుజనా ఫౌండేషన్ అడ్వైజర్ వేజెండ్ల శ్రీనివాస్ రావు డెవలప్మెంట్ ఫోరం లు, సుజనా మిత్ర ల వ్యవస్త పని చేసే తీరును పవర్ పాయింట్ ద్వారా వివరించారు..ఈ సందర్భంగా 22 మంది సుజన మిత్ర లకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అంద చేశారు.. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, కూటమి నేతలు బొమ్మసాని సుబ్బారావు, కోగంటి రామారావు, అమ్మిశెట్టి వాసు, బాడిత శంకర్, పైలా సోమినాయుడు, ఫతాఉల్లా, బుల్లా విజయ్ కుమార్, మైలవరపు దుర్గారావు, మహాదేవు అప్పాజీరావు, మరుపిళ్ళ రాజేష్, అత్తలూరి ఆదిలక్ష్మి పెదబాబు, ఉమ్మడి వెంకటేశ్వరరావు, గుడివాడ నరేంద్ర రాఘవ, పోతిన భేసు కంటేశ్వరుడు యేదుపాటి రామయ్య, తిరుపతి అనూష, తదితరులు పాల్గొన్నారు.

# విజయ డయిరీకి లాభాలు.! వినియోగదారులకు భారాలు..!!

### కృష్ణామిల్క్ యూనియన్ పెంచిన పాల ధరలను ఉపసంహరించాలి

### సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు




విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి) కృష్ణా మిల్క్ యూనియన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.200 కోట్లు లాభం వస్తే, విజయ డయిరీ వినియోగదారులకుపాల ధరలను లీటర్ రూ.2 చొప్పున పెంచి,భారాలు వేయటం సబబుకాదని జి కోటేశ్వరరావు అన్నారు.విజయవాడ సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో పెంచిన పాల ధరలను ఉపసంహరించాలని కోరుతూ పాల ఫ్యాక్టరీ వద్ద జరిగిన నిరసనలో కోటీశ్వరరావు మాట్లాడుతూ కృష్ణామిల్క్ యూనియన్ 1,50వేల పాడి రైతుల కుటుంబాలతో 6 దశాబ్దాలుగా గ్రామాలలో సేవలందిస్తుందన్న ప్రచారం ఊదరగొడుతుందన్నారు. నవ్విపోదురుగాక నాకేమిసిగ్గన్న చందంగా ఏప్రిల్ ఒకటి నుండి రూ.2,ఇలా 6 నెలలకొకసారి పాల రేట్లను పెంచి భారాలు వేస్తుందని దుయ్యబట్టారు.ప్రభుత్వాలు పాడి పరిశ్రమలకు సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాల్సి ఉందన్నారు. పరిశ్రమ నిర్వాహకులు ప్యాకింగ్ ధరలు పెరిగాయన్న పేరుతో పాలవినియోగదారులపై ధరల భారాలు వేయటం దుర్మార్గమన్నారు.మంగళవారం పాల ధర పెంచగానే,హెూటల్స్ లో టీ ధరలను పెంచేశారని,చైన్ సిస్టం మాదిరిగా పాలతోపాటుగా పాల ఉత్పత్తులపై ఈ భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కృష్ణా మిల్క్ యూనియన్ సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి 1200 కోట్ల వ్యాపారం చేయగా అందులో 200 కోట్ల రూపాయలు లాభాలు గడించటం వాస్తవం ...? అని ప్రశ్నించారు. అలాగే 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 1350 కోట్లతో వ్యాపార విస్తరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న కృష్ణ మిల్క్ యూనియన్,మరింత లాభాలు వచ్చే అవకాశం ఉన్న సంస్థ, ఎందుకు ప్రజలపై భారాలు వేయటానికి పూనుకుంటుందో చెప్పాలన్నారు. వినియోగదారులపై వేసే భారం సరైనదికాదని,వచ్చిన లాభాలతో ప్రొడక్ట్స్ పెంచుకోవచ్చు, పాలు సేకరణ పెంచటంతో, ప్రజలకు మరింత చేరువు కావోచ్చని సూచన సీపీఐ చేస్తుందన్నారు. పాడి పరిశ్రమ శాఖ మంత్రి అచ్చం నాయుడు స్పందించాలని, సంస్థను పరిరక్షించాలని కోరారు. ప్రజలపై పడిన పాల ధరల భారాలను టీడీపీ, జనసేన, బీజేపీ (ఎన్ డి ఏ రాష్ట్ర ప్రభుత్వం) నైతిక బాధ్యత వహించాలని, తక్షణమే పెంచిన పాల ధరలను ఉపసంహరించాలని సీపీఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడయ్య, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు డీ వీ రమణబాబు, తూనం వీరయ్య, కే నాగేశ్వరరావు, సింగరాజు సాంబశివరావు, డివిజన్ కార్యదర్శిలు కుర్ర శివయ్య, ఆర్ మైకేల్, కె వెంకటేశ్వరరావు, బోరా రామకృష్ణ, పగిడికత్తుల రాము, మురుగేషన్ రాము, బాపనపల్లి వీరాంజనేయులు, రవి,బెవర శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, సభ్యులు శ్రీరామ్ రవి, యేసు, ఎస్ కె నజీర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయి కుమార్, అమీర్, సిద్ధిక్, మారుతి, సూరిబాబు, ఎలమంద, రామారావు, ఓర్సు భారతీ, దుర్గాసి రవణమ్మ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పని చేయలేని స్థితిలో ఉన్న బిల్డింగ్ పెయింటర్స్ కి చేయూత



విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ ,చిట్టి నగర్ బిల్డింగ్ పెయింటర్స్ అసోసియేషన్స్ వారి అధ్వర్యం లో తోటి కార్మికులు ఆరోగ్య రీత్యా పని చేయలేని తోటి కార్మికులకు బుధవారం నిత్యావసర సరుకులు అందించారు. వయో భారంతో వృత్తి పనులు చేయలేని అభాగ్యులకి దాతల చేయుతతో ఈ కార్యక్రమం నిర్వహించారు. చిట్టినగర్ లోని పెయింటర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ,తోటి కార్మికులకు మేము ఉన్నాం అనే భరోసా ఇస్తూ నిత్యావసర సరుకుల కిట్లు అందించారు. అసోసియేషన్ అధ్యక్షులు మేధర . శ్రీనివాస్, కార్యదర్శి యు. ప్రసాద్, సూరి బాబు, వేవిన శ్రీనివాస్, బి శ్రీనివాస్, జి. శ్రీనివాస్, ఎస్. ప్రసాద్, కృపా రావు, పి. లక్ష్మణ్ రావు, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి క సహాయ సహకారములు అందించిన దాతలు బంగారు అప్పారావు , ప్రముఖ పారిశ్రామిక వేత్త చింతలపూడి సత్యనారాయణ , విజయ లక్ష్మి లకు అసోసియేషన్ అధ్యక్షులు: మేధర శ్రీనివాస్ హృదయపూర్వక ధాన్యవాదాలు తెలిపారు. కాగా ప్రతి యొక్క చేతి వృత్తి కార్మికులకు,తాము సహాయ సహకారములు అందించుటకు సిద్ధముగా ఉన్నామనిఅధ్యక్షులు మేధార శ్రీనివాస్ తెలిపారు. వివరాలకు ( 9390142875 ) .కార్యదర్శి యు. ప్రసాద్ ( 80965 08585) నెంబర్లుకు ఫోన్ చేయాలని వారు తెలిపారు.

## శివ దుర్గ సేవా ట్రస్ట్ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుక.

### అన్నదాన కార్యక్రమం నిర్వహణ.





కలిదిండి ఏప్రిల్ 2 (వార్తా ప్రభ) ఈరోజు ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం,పేదలంక గ్రామంలో ఉన్న శివ దుర్గ సేవా ట్రస్ట్ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. పేదలంక గ్రామమునకు చెందిన బొర్రా ప్రేమ్ కుమార్ బొర్రా విజయ కుమార్తె ద్రితి కేథరిన్ పుట్టినరోజు సందర్భంగా ద్రితి కేథరిన్ తల్లిదండ్రులు శివ దుర్గ సేవా ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో శివ దుర్గ సేవా ట్రస్ట్ డైరెక్టర్ పంతగాని వెంకటేశ్వరరావు సూచనల మేరకు,శివ దుర్గ సేవా ట్రస్ట్ ప్రెసిడెంట్ దుగ్గిరాల సమూయేలు పాల్గొని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కొండపల్లి బాలుర హైస్కూల్లో ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ నియమించాలి



ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 02(వార్తా ప్రభా ప్రతినిధి): కొండపల్లి జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ నియమించాలని ప్రధానోపాధ్యాయులు యం. శేషగిరిరావు కు స్థానిక ముస్లిం పెద్దలు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ విద్యార్థులు చదువుతున్నారని వారందరు ఉర్దూ టీచర్ లేకపోవడంతో ఉర్దూ మొదటి భాషకు దూరం అవుతున్నారనీ అన్నారు. ప్రాథమిక విద్య ను స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉర్దూ లో ఒకటి నుండి 5వ తరగతి వరకు ప్రథమ భాష ఉర్దూ ఎంచుకొని ప్రాథమిక విద్యను పూర్తి చేస్తున్నారు. అనంతరం 6 తరగతి నుండి వీరికి సమీపంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండపల్లి ఉర్దూ ప్రథమ భాష అవకాశం లేనందున ముస్లిం మైనార్టీ విద్యార్థులు ఉర్దూ భాష కు దూరం అవుతున్నారు. మరికొంతమంది విద్యార్థులు ఉర్దూ భాష లేనందున డ్రాప్ అవుట్ గా మిగిలిపోతున్నారనీ తెలిపారు.జిల్లా లోనీ జగ్గయ్యపేట,నందిగామ, కంచికచర్ల,పరిటాలలో ఆరవ తరగతి నుండి ఉర్దూ ప్రథమ భాష కు ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ పోస్టు మంజూరు చేసియున్నారనీ తెలిపారు.కావున ఉర్దూ ప్రథమ భాష బోధించుటకు ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ పోస్టును నియమించేందుకు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమం లో మైనార్టీ పెద్దలు మొహమ్మద్ హబీబుల్లా, రెహమాన్ అడ్వకేట్,ఆసిఫ్,అజీజ్, అక్రమ్, మస్తాన్వలి, కరీం, నజీముద్దీన్, బాజీ, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# అనురాగ్ లో ఘనంగా ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవ వేడుకలు










కాప్రా,ఏప్రిల్ 2, (వార్తాప్రభ) యెల్లారెడ్డి గూడ లో కల అనురాగ్ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం ను ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు డా. నిఖిల్ భారత్, పీడియాట్రిషన్, ఆలీవ చిల్డ్రన్స్ క్లినిక్, మరియు డా. రాగి రాజన్, పీడియాట్రిషన్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమమును ఉదయం 11.30. గ. లకి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థన గీతం తో ప్రారంభించారు. అతిథిలకు మానసిక దివ్యాంగ పిల్లలు పుష్పగుచ్చాలను బహూకరించి స్వాగతించారు. డా. నిఖిల్ భారత్ ఆటిజం అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రచురించిన పోస్టర్ ని విడుదల చేసారు. పిదప ఆటిజం గురించి మాట్లాడుతూ ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ (ఏ ఎస్ డీ) అనేది ఒక న్యూరో డెవలప్మెంటల్ రుగ్మత అని తెలిపారు. ఈ ఆటిజం లక్షణాలను ముందుగా స్కానింగ్ లో గాని మరి ఏ ఇతర పరీక్షలలోకానీ గుర్తించలేము అని మరియు తల్లి తండ్రులుకు ఇటువంటి ఇబ్బందులున్నాయని తెలిపినప్పుడు వారు అంగీకరించడానికి అవకాశములు తక్కువని, వారు గుర్తించి అంగీకరించే టప్పటికి పిల్లవాని వయసు సుమారు ఏడూ నుండి తొమ్మిది సంవత్సరాలు అవుతుందని, ఈ వయస్సులో ఏ థెరపీ లో కానీ సరి అయిన రిజల్ట్స్ రావడము కష్టమవుతుందని తన అనుభవాలను గురించి వివరిస్తూ, ఇటువంటి అవేర్నెస్ కార్యక్రమములవలన త్వరితగతిన పిల్లలకు సరిఅయిన థెరపీ లో శిక్షణ ఇచ్చి సరిచేయవచ్చునని తెలిపారు.డాక్టర్. రాగ రాజన్, మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ప్రినేటల్ మరియు ప్రసవానంతర సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను గురించి చెప్పారు. ఈ ఆటిజం పిల్లల సంరక్షణ మరియు పిల్లలను పెంచడములోఎర్లీ ఇంటర్వెన్షన్ కార్యక్రమములు కీలక పాత్ర లు ఫోశిస్తాయని ఆమె నొక్కి చెప్పారు. అనురాగ్ లో సిబ్బంది చేయు చున్న సేవలూ సమాజమునకు ఎంతో మేలు కర మని శ్లాఘించారు.శ్రీమతి బిందు డైరెక్టర్, మాట్లాడుతూ ఆటిజంతో బాధపడుతున్న పిల్లల కుటుంబాలతో కలిసి పనిచేయడము చాలాకష్టతరమని, మానసిక దివ్యాంగులకు 1:8 నిష్పత్తితో శిక్షణ ఇవ్వవచ్చునని, మరి ఈ ఆటిజం పిల్లలకు థెరపీ ల తో పాటూ 1:1 నిష్పత్తితో శిక్షణ కొరకు ఉపాధ్యాయులు కావలెనని తెలుపుతూ, తన అనుభవాలను సవాళ్ళను మరియు విజయాలను హైలైట్ చేసి వివరించారు. అనురాగ్ లో ప్రస్తుతము 26 మంది ఆటిజం పిల్లలు శిక్షణ పొందుతున్నారని చెప్పారు. ఈ పిల్లలో మార్పుకొరకు తల్లితండ్రుల ఓర్పు సహనము మరియువారి సమయము కూడా ఎంతో ప్రాధాన్యం అని అన్నారు.అని అన్నారు.ఆటిజం పిల్లలు ప్రదర్శించిన స్కిట్ మరియు సోలో నృత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ముగ్దులను చేసాయి. శ్రీమతి ప్రసన్న టీచర్ ఆధ్వర్యములో ఈ కార్యక్రమములు జరిగినవి. పూసల గుచ్చడము మరియు గ్లాస్ లను పిక్ చేసి ప్రోగు చేసినటువంటి కార్యక్రమాల లో విజేతలకు డాక్టర్. నిఖిల్ భారత్ మరియు డాక్టర్. రాగి రాజన్ లు బహుమతులను ప్రదానం చేశారు.అనురాగ్ స్పెషల్ స్కూల్ వ్యవస్థాపకుడు డాక్టర్ రామ్, అతిథులను జ్ఞాపిక మరియు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమములో అనురాగ్ స్పెషల్ స్కూల్ ప్రతినిదులు శ్రీమతి టి. రమ టీచర్, మరియు శ్రీమతి హేమ టీచర్ మరియు శ్రీమతి ప్రసన్న టీచర్, తల్లిదండ్రులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. హాజరైన వారందరికీ పౌష్టిక విలువలు కల భోజనం అందించడంతో కార్యక్రమం ముగిసింది

## హెూటల్ లో అగ్నిమాపక నిరోధ పరికరాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన విఎంసి ఫైర్ సిబ్బంది






విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి బుధవారం వైబ్రాంట్ హెూటల్, ఎమ్ జి రోడ్ మినర్వా గ్రాండ్, సర్వీస్ రోడ్, ఏలూరు రోడ్ లోనిహెూటల్స్ ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ తనిఖీ లో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి,రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వారికి ట్రాఫిక్ ఎస్ ఐ వినూత్న శిక్ష

**నిబంధనలు ఉల్లంఘించిన వారికి ట్రాఫిక్ విధులు**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి): ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన చోదకులకు ఇబ్రహీంపట్నం పోలీసులు రెండు గంటలపాటు ట్రాఫిక్ విధులు విధించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం సీఐ ఎ.చంద్రశేఖర్ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఆర్ఎస్సై బి.లక్ష్మణరావు, సిబ్బంది రింగ్ సెంటర్ లో బుధవారం తనిఖీలు నిర్వహించారు. శిరస్త్రాణం ధరించకుండా, ట్రిపుల్ రైడింగ్, లైసెన్సు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడిన 13 మందితో రెండు గంటలు ట్రాఫిక్ నిర్వహణకు సహాయంగా వినియోగించుకున్నారు. వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలని ట్రాఫిక్ ఆర్ఎస్సై లక్ష్మణరావు సూచించారు.

## కన్నెపల్లి మండలంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

బెల్లంపల్లి ఏప్రిల్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి) దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక తొలి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని అన్నారు...బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండల కేంద్రం, మండలంలోని జన్కాపూర్,జజ్జరవెలల్లి, టేకులపల్లి వీరాపూర్, ముత్తాపూర్,నాయకన్ పేట, మెట్టుపల్లి,లింగాల గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు, మండల అధ్యక్షుడు పప్పుల రామాంజనేయఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్,మాజీ కో ఆప్షన్ మెంబర్ అంకూస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కన్నెపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే వనమా స్థాయి ని మించి మాట్లాడుతున్నారు

- 4 అడుగులు వేయలేని... 4 మాటలు మాట్లాడలేని వనమా సీఎం పై విమర్శలు చేయడం విడ్డూరం
- ఆయన కొడుకు అక్రమాలకు కుటుంబాలే బలి అయ్యాయి
- హెచ్‌సియూ భూముల విషయంలో తప్పుడు ప్రచారం తగదు
- కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదు
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 2, (వార్తాప్రభ) కొత్తగూడెం కంచె గచ్చిబౌలిలో అంతర్జాతీయ సంస్థలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిఎం రేవంతర్ రెడ్డి ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ అన్నారు. కొంత మంది రాజకీయ కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో ఇంచు భూమిని సైతం ముట్టుకోమని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. చుంచుపల్లి మండలంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్ధాల మీద బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని ప్రభుత్వం లాగేసుకుంటున్నట్లు దుష్ప్రచారం జరుగుతోందని, వాస్తవాలు ప్రజలకు తెలియాలని స్పష్టం చేశారు. 2004లో 400ఎకరాలను ఐఎంజీ భారత్‌కు అప్పటి ప్రభుత్వం అప్పగించిందని, దానికి బదులుగా అప్పటి ప్రభుత్వం గోపన్‌పల్లిలోని 397 ఎకరాలు హెచ్‌సియూకి ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లీ రావుకు చెందిన ఐఎంజీ భారత్ అనే ఫ్రాడ్ కంపెనీకి ఇచ్చిన భూ ఒప్పందాన్ని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ఆ సంస్థ కోర్టుకు వెళ్లగా ప్రజల ఆస్తి ప్రజలకే ఉండాలని ప్రభుత్వం పోరాటం చేసిందన్నారు. సిఎం రేవంత్ ప్రభుత్వం కొట్లాడి కేసు గెలిచిందని వెల్లడించారు. బిఆర్ఎస్ నాయకుడు వనమా స్థాయి మరిచి మాట్లాడుతున్నారని, రౌడీలు ఎవరో తెలుసని, అవినీతి, అక్రమాలకు పాల్పడ వాళ్ళ గురించి ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. దళితబంధు పేరిట రాంబంధువుగా మారి అమాయక దళిత ప్రజలను మోసం చేసిన చరిత్ర మీదని విమర్శించారు. కొడుకు అక్రమాలకు కుటుంబాలే బలయ్యాయని, కాంగ్రెస్ భిక్షతోనే నేడు ఈ స్థాయిలో ఉన్నారని మరవకూడదని హితవు పలికారు. సరిగ్గా నాలుగు అడుగులు నడవలేరు, నాలుగు మాటలు మాట్లాడలేని స్థితిలో ఉన్న మనమా సిఎం రేవంత్ రెడ్డి పై వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందంటూ ఎద్దేవ చేశారు. ఇక మీద కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవిప్రసన్న, రైల్వే బోర్డు మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి, మండే హనుమంతరావు, జిల్లా యువనజ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, నియోజకవర్గ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, నాయకులు సుందర్‌రాజు, రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడకు ప్రత్యేక గుర్తింపు తేవడంలో భాగస్వాములుకండి

**- బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల్లో పాల్గొనండి**
**- పర్యాటకులను ఆకర్షించేలా టైటిల్, ట్యాగ్‌లైన్ లను సూచించండి**
**- పోటీలో విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులు అందిస్తాం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపు**



విజయవాడ ఏప్రిల్ 2, (వార్తాప్రభ) రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించి, సరైన గుర్తింపు తెచ్చేందుకు బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలను నిర్వహిస్తున్నామని.. ఔత్సాహికులు విజయవాడ నగరంపై ఉన్న ఆసక్తిని, ఆలోచనలను ప్రతిబింబించేలా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించాలని, పోటీలో విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులు అందజేస్తామని ఔత్సాహికులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.విజయవాడ నగరానికి బ్రాండ్ ఇమేజ్ టైటిల్, ట్యాగ్‌లైన్ ను ఆహ్వానిస్తూ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ బుధవారం ప్రకటన విడుదల చేశారు. భౌగోళికంగా, చారిత్రకంగా విద్య, వైద్య, పారిశ్రామిక, సాంస్కృతిక కళా రంగాల్లో గుర్తింపు పొందిన విజయవాడ నగరం రాజధాని అమరావతికి ముఖద్వారం కావడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. అమరావతి నగరాన్ని దేశవిదేశాల పర్యాటకులు సందర్శిస్తున్న తరుణంలో విజయవాడకు ఒక బ్రాండ్ ఇమేజ్ సంతరించుకునేలా బ్రాండ్ టైటిల్‌ను పెట్టాలన్న ఆలోచన రావడం జరిగిందన్నారు. ఈ ఆలోచనను ఆచరణలో పెట్టి, అత్యుత్తమ బ్రాండ్ టైటిల్‌తో నగరానికి గుర్తింపు తెచ్చేందుకు బ్రాండ్ టైటిల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ నగర ప్రజలతో ఇతర ప్రాంతాల వారు సైతం ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నామన్నారు. విజయవాడ నగరంపై మంచి ఆలోచన, ఆసక్తి కలిగిన ఔత్సాహికులు వారి ఆలోచనలకు పదునుపెట్టి బ్రాండ్ టైటిల్, ట్యాగ్‌లైన్‌ను సూచించాలని పిలుపునిచ్చారు. ఉదాహరణకు కేరళ–గాడ్స్ ఓన్ కంట్రీ, బెంగళూరు – సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా, జైపూర్ – పింక్ సిటీగా గుర్తింపు పొందిన తరహాలో విజయవాడ కూడా ప్రత్యేక గుర్తింపు పొందేలా టైటిల్ ఉండాలన్నారు. టైటిల్ సూచించడానికి గల కారణాలు, ఆలోచనలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. టైటిల్ పోటీ అనంతరం లోగో రూపకల్పనపైనా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. బ్రాండ్ టైటిల్‌ను సూచించడం సువర్ణావకాశమని, బహుమతులు గెలుపొందడంతో పాటు టైటిల్ సూచించిన వారి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బ్రాండ్ టైటిల్, ట్యాగ్‌లైన్‌ను Brandvjacomp.collectorntrdist@gmail.com మెయిల్ ఐడీకి పంపాలని, దీంతో పాటు పంపిన వారి పేరు, చిరునామా, మొబైల్ నంబరును తెలియజేయాలన్నారు. పోటీల్లో ఉత్తమ టైటిల్, ట్యాగ్‌లైన్‌ను ఎంపిక చేసి, విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులను అధికారికంగా అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.




యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జి నరసింహ యాదవ్ ను అభినందిస్తున్న రాష్ట్ర గొర్రెల పెంపకదాలో సంఘ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, అఖిల భారత మహా సంఘం జాతీయ అధ్యక్షులు బుస గాని లక్ష్మయ్య యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య మరియు నాయకులు గోరిపర్తి శ్రీనివాసరావు యాదవ్, వీర్ల నాని, చాట మునిరాజు యాదవ్ తదితరులు **వార్త ప్రభ, విజయవాడ**

## విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టండి

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**





విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి) విస్తృతంగా యాంటీ లార్వా ఆ పరేషన్లు చేపట్టమన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. బుధవారం ఉదయం కమిషనర్ ఆదేశాల మేరకు అజిత్ సింగ్ నగర్, శ్రీనగర్ కాలనీ, సత్యనారాయణపురం, విద్యాధరపురం, ప్రాంతాలలో మలేరియా సిబ్బంది తో యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించారు. బయాలజిస్ట్ సూర్యకుమార్.అజిత్ సింగ్ నగర్, పి అండ్ టి కాలనీ పరిసర ప్రాంతాల్లో విజయవాడ నగర పాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్ మలేరియా సిబ్బందితో సైడ్ డ్రైన్ లలో నీటి నిలువల వల్ల కాలువలో దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశాలు ఉన్నందున వాటిలో డిసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేసి, సైడ్ డ్రైన్ లో నీటి ప్రవాహం లో ఎటువంటి ఆటంకం లేకుండా పరిశుభ్రపరిచి, యాంటీ లార్వా ఆపరేషన్ లో భాగంగా దోమలు ఉత్పత్తి చెందకుండా ఎం.ఎల్ ఆయిల్ స్ప్రే చేశారు. కాలువలో పేరుకుపోయిన గుర్రపుడె క్కలను పరిశుభ్రపరచటమే కాకుండా ఎం.ఎల్ ఆయిల్ స్ప్రే చేసి, కలవపైన దోమలు ఉత్పత్తి కాకుండా చర్యలు తీసుకున్నారు . మరోవైపు మలేరియా సిబ్బంది బోట్ల సహాయంతో గొర్రెపుడెక్కలను తొలగించి, కాల్వ ప్రవాహంలో ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నారు. ట్రక్సర్ మెషిన్ సహాయంతో త్వరితగతిన గుర్రపుడెక్కలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకున్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఎంతో మందికి స్ఫూర్తిదాయకులు

**- శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ఘన నివాళి**



శేరిలింగంపల్లి,ఏప్రిల్ 2 (వార్తాప్రభ):బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ %శ% రోడ్డు వద్ద గల శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్,కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,దొడ్ల వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి మరియు గౌడ సోదరులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అసమానన్నారు .మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి,బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తున్నాను అని,ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని పీఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు.శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి రాజకీయ,సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండ ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానం అని పీఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు.సామాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటనే కాదు ఏకంగా గోల్కొండ కోటనే కొల్లగొట్టిన సర్వాయి పాపన్న జీవితం అందరికి ఆదర్శమని, భారత దేశాన్ని పాలించే మొఘల్ చక్రవర్తులు పాపన్న పై దాడి చేస్తే సమన్యుల్లో స్ఫూర్తిని నింపి మొఘల్ సైన్యాన్ని ఓడించడే తప్ప పాపన్న ఎక్కడ లొంగలేదు అని పీఏసి చైర్మన్ గాంధీ అన్నారు.సమాజంలో జరిగే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని,ధనంకాని,అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి,ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి,తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని,1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు.అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 %-%12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం.పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు.శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో,పాపన్న కూడా తెలంగాణలో మొఘల్ పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ,వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.ఒక సామాన్య వ్యక్తి శతృదుర్భేద్యమైన కోటలను వశపర్చుకో వడం అతని వ్యూహానికి నిదర్శనం.సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు.అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు,మొగలాయి తొత్తులైన నిజాములు,కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారు. 1700 - 1705 మధ్యకాలంలో ఖిలాషాపురంలో మరొక దుర్గం నిర్మించాడు.ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు.తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే.అతని సామ్రాజ్యం తాటికొండ,కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్ ,హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి.భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు.జానపద కళాకారులు తరతరాలుగా 3,4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద,భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించబడ్డాయి.పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు.ఖజానా కొరకు అతను జమిందార్,సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు.పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు.అతని రాజ్యంలో సామాజిక న్యాయం పాటించేవాడు.తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు.అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు.అది రూపం మారినా నేటికీ అలానే ఉంది అని పీఏసి చైర్మన్ గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్,ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్,యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్,కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్,గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్,యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్,రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్,నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్,ఏకాంత్ గౌడ్, లింగం గౌడ్,మల్లేష్ గౌడ్, రాములు గౌడ్,వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్,పవన్ గౌడ్,సాయికుమార్ గౌడ్,జగన్ గౌడ్,గణేష్ గౌడ్ మరియు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,చాంద్ పాషా,జహీర్,మల్లేష్ గౌడ్,మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వం కోల్పోయిన చిరు వ్యాపారస్తులను ఆదుకోవాలి






**రాజాం, ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ (ఏఐటీయూసీ అనుబంధం), భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాజాం నగర సమితి ధర్నా కార్యక్రమం ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయధారుల కార్మిక ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజాం మున్సిపల్ కమిషనర్ మరియు పట్టణం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇరువురు ఆధ్వర్యంలో గత తేదీ03=03=2025 వీధి విక్రయదరుల చట్ట ప్రకారంగా చిరు వ్యాపారస్తులకు జన సంచలన ఉన్న స్థలాల్లో 30 రోజుల ముందస్తు నోటీస్ ఇవ్వకుండా అర్ధాంతరముగా ఇరువురు అధికారులు ప్రాతపదంతో తొలగించడం జరిగినదన్నారు. ఈ ఒక ఘటనలో ఒక్కొక్క వీధి విక్రయదారులకు 5 వేలు నుండి 10 వేల రూపాయల వరకు నష్టాన్ని సరిచూసి విధానాన్ని అధికారులు అందరికీ కల్పించారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అధికారులను అడగగా రెడ్ జోన్ అంటున్న తప్పించుకుంటున్న రెడ్ జోన్ ప్రకటించే విధానాన్ని, అడిగితే తర్వాత చెప్తానని మాట దాటేస్తున్నారు కమిషనర్. ఎక్కడ అయితే తొలగించారో యధా స్థలంలోనే జీవనోపాధి కావాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చే సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కలవాలని పిలుపునివ్వడం జరిగినది. రాజాం పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు ఎన్ నాగభూషణ్ లు మాట్లాడుతూ శ్రీనివాస థియేటర్ ఎదురుగా సిరి వ్యాపారస్తుల అనేక సంవత్సరాలుగా జీవన ఉపాధి సాగిస్తున్న పారుపై అదంతాయని తొలగించడం అన్యాయం అన్నారు. గతంలో బస్సు తిరిగే రోడ్డుని తప్పుడు కూడా వ్యాపారాలు సాగింది కానీ ఈనాడు అభ్యంతరంగా తొలగించి రెండు నెలలు జీవనంపాది లేకుండా ఇంటి అద్దెలు కట్టుకోలేక స్కూల్ పిల్లల ఫీజులు కట్టలేక కరెంట్ బిల్లులు కట్టలేక సతమత అవుతున్న చిరు వ్యాపారస్తులు రోడ్డుని పడేయడం అన్యాయమని రెడ్ జోన్ తొలగించినంతవరకు రాజకీయ పోరాటం చేయడానికి సిద్ధమని వీధివిక్రయదారుల పక్షాన మాట్లాడటం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో నగర నాయకులు యండమూరి కృష్ణ జామీ అప్పారావు ఎందవ కమలమ్మ సీతమ్మ పెద్ద ఎత్తున వీధివిక్రయదారులు పాల్గొన్నారు.

# మోటార్ బైక్స్ చోరీ కేసులో ఐదుగురు యువకులు అరెస్టు

● వీరిలో నలుగురు మైనర్ బాలురు ● 6 మోటర్ సైకిళ్ళు ను రికవరీ చేసిన మైలవరం పోలీసులు





**మైలవరం,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** జల్సాలకు అలవాటుపడి, విలాసవంతమైన జీవనం గడిపేందుకు బైకుల దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు యువకులు జైలుపాలయ్యారు. ఐదుగురిలో నలుగురు మైనర్ బాలురు కావడం విశేషం. ఇందుకు సంబంధించిన వివరాలను మైలవరం డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వై.ప్రసాదరావు మైలవరం పోలీస్ స్టేషన్లో బుధవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మైలవరం గ్రామంలోని విజయవాడ రోడ్డులో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఉదయం 7 గంటల సమయంలో కొంతమంది యువకులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నారని సబ్ ఇన్స్పెక్టర్ కె.సుధాకర్ కి వచ్చిన సమాచారం మేరకు మైలవరం సిఐ డి.చంద్ర శేఖర్, ఎస్సై మరియు సిబ్బంది తో కలసి మెరుపుదాడి చేసి 5 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద దొంగలించిన 6 బైకులు స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు. 5 గురు వ్యక్తులలో నలుగురు child in conflict with law (CCL) అయి ఉండటం గమనార్హం అని అన్నారు. వారిని విచారించగా సదరు పై వ్యక్తులు, మరికొంతమంది ఈ కేసుకు సంబంధించి తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తులతో కలిసి ఎన్టీఆర్ జిల్లా మరియు కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో బైకులు దొంగతనం చేసి అమ్ముకుంటూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నట్లు గుర్తించామని ఏసీపి తెలిపారు. ఈ కేసులో సీజ్ చేసిన 6 మోటార్ బైకులలో ఒకటి విజయవాడ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అయ్యి ఉండగా మిగిలిన 5 మోటార్ సైకిల్స్ మైలవరం పోలీస్ స్టేషన్ పరధిలో అయ్యి ఉన్నాయని ఏసీపి వెల్లడించారు. అరెస్టు చేసిన ముద్దాయిలను కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీపి ప్రసాదరావు స్పష్టంచేశారు. ఈ కేసులో ప్రతిభ చూపించిన ఏసీపి ప్రసాదరావు, సీఐ చంద్ర శేఖర్, ఎస్సై కె.సుధాకర్, పోలీస్ కానిస్టేబుల్ హరిబాబు, హెడ్ కానిస్టేబుల్ మురళీ కానిస్టేబుల్ బి.జగన్, పి.రాజేష్ లను ఎస్.వి రాజశేఖర్ బాబు (కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయవాడ) అభినందించారు.

# కలగర గ్రామంలో పశువుల కోసం నీటి తొట్ల నిర్మాణం

● టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు గరిమెళ్ళ భాస్కరరావు.



**విస్సన్నపేట,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** కలగర గ్రామంలో పశువుల దాహాని తీర్చడానికి నరేగా నిధులతో నీటి తొట్ల నిర్మాణ పనులకు గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు గరిమెళ్ళ భాస్కరరావు శంకుస్థాపన చేశారు. గ్రామ పార్టీ కార్యదర్శి పగుట్ల రమేష్. వల్లభనేని వెంకటేశ్వరరావు. తుమ్మలపల్లి చెన్నారావు. గరిమెళ్ళ శ్రీనివాసరావు. నందిగాం నాగేశ్వరావు. గరికపాటి మోహన్. వంగలపాటి వెంకట్రావు. తుమ్మలపల్లి మల్లేష్ రావు. గరిమెళ్ళ చలపతిరావు. అనంత నాగరాజు. మోదుగు అశోక్. పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవలు అందించిన కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు

● కేంద్ర మంత్రి నుంచి పురస్కారం అందుకున్న చైర్పర్సన్ గీతాంజలి శర్మ, సీఈవో శ్యామ్ మనోహర్



**మచిలీపట్నం,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు 2024- 25 ప్రగతిని సహకార బ్యాంక్ చైర్ పర్సన్ గీతాంజలి శర్మ వెల్లడించారు. సహకార బ్యాంకు షేర్ క్యాపిటల్ 393.78 కోట్ల నుండి 418.50 కోట్లకు పెరిగిందని తెలిపారు. డిపాజిట్లు 3094.40 కోట్ల నుండి 3265.20 కోట్లకు 170.79 నికరంగా పెరిగిందని, బృణాలు 7955.42 కోట్ల నుండి 8041.94 కోట్లు అనగా 86.52 కోట్లకు పెరిగాయి. బ్యాంకు వ్యాపారం 11049.82 కోట్ల నుండి 11307.14 కోట్లకు అనగా 257.32 కోట్లు పెరిగిందని గీతాంజలి శర్మ వివరించారు. ప్రాఫిట్ బి ఫర్ టాక్స్ 99.27 కోట్లు ఆర్జించింది. నాన్ పెర్ఫార్మింగ్ బ్యాంకింగ్ పాత బకాయన వసూలు చేయడంతో (యన్పి ఏ) 2.65శాతం నుండి 2.46 శాతం కు తగ్గించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో బ్యాంకుకు అనుబంధంగా ఉన్న 425 ప్రాథమిక సహకార సంఘాల ల కార్యాలయాలను కంప్యూటరీకరణ చేశారని, ఇప్పటికీ314 సంఘాలలో 74 శాతం కంప్యూటరీకరణ పూర్తయింది. నూతనంగా 66 మంది స్టాఫ్ అసిస్టెంట్లను నియమకాలకు చేపట్టడానికి నిర్ణయించారు. ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఐబీపీఎస్ రాత పరీక్షలను త్వరలోనే నిర్వహిస్తామని అన్నారు. 26.11.2024 ఢిల్లీలో జరిగిన నాగ్స్కాబ్ ఉత్తమ పనితీరు ఘనపరిచినందుకుగాను కేంద్ర హోం శాఖ, సహకార శాఖ మాత్యులు అమిత్ షా నుండి పురస్కారమును అందుకున్నారు. ప్రతి సంవత్సరం బ్యాంకు తమ లాభాల నుండి 6 శాతం డివిడెంట్ ను షేర్ హోల్డర్లకు ఇస్తున్నామని కృష్ణాజిల్లా సహకార బ్యాంకు చైర్పర్సన్, కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తెలిపారు.

# వక్ఫ్ బిల్లు ఆమోదం ఆనందదాయకం

-భారతీయ జనతా పార్టీ నేతల వెల్లడి



**కోడూరు,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** వక్ఫ్ బిల్లు ఆమోదం ఆనందదాయకం అని, కేంద్ర ప్రభుత్వ చొరవ అభినందనీయం కోడూరు మండల భాజపా నేతలు అన్నారు. వక్ఫ్ చట్టం సవరణ చేసి, ఎన్నో ప్రభుత్వ, దేవాలయ భూములను వాటి కభందహస్తాల నుంచి విడిపించిన కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలందరూ రుణపడి ఉన్నారని అన్నారు. ఇటువంటి సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్న మోడీ ప్రభుత్వానికి తాము రుణపడి ఉన్నామని, అన్ని వర్గాలను సంతృప్తి పరిచేలా చేసిన ఈ చట్టం నిజమైన లౌకికవాదానికి నిదర్శనమని భారతీయ జనతా పార్టీ నేతలు తెలిపారు. ఈ అమెండ్మెంట్ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన ఎన్డీఏ మిత్రపక్షాలైనటువంటి, తెలుగుదేశం, జనసేన, జెడి యు, అధ్యక్షులైన నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నితీష్ కుమార్ కు భారతీయ జనతా పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు అన్నారు. ఈ సమావేశంలో అవనిగడ్డ నియోజకవర్గం కో కన్వీనర్ తుంగల వెంకటగిరి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కోట సత్యనారాయణ, కృష్ణాజిల్లా ఓబీసీ మోర్చా ఆర్టిఏ కన్వీనర్ కొండవీటి రామకృష్ణ, కోడూరు మండల అధ్యక్షుడు వడుగు నాగబాబు, అవనిగడ్డ కిసాన్ మోర్చా అధ్యక్షుడు భూపతి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# కొమ్మారెడ్డి హైస్కూల్ నందు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు...




**కృత్తివెన్ను,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** స్థానిక కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు బుధవారం నాడు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. యూకేజి పూర్తిచేసుకుని ఒకటవ తరగతిలోకి అడుగుపెడుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుక నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మరియు స్కూల్ సెక్రెటరీ కరస్పాండెంట్ కె ఎస్ వి జి శోభ పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా యూకేజీ నుంచి పదవ తరగతి వరకు వివిధ పోటీలలో,పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచిన 177 మంది విద్యార్థిని విద్యార్థులకు స్టార్ సర్టిఫికెట్లు మెమెంటోళ్లను అందించడం జరిగింది ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించేలా ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. స్టార్ సర్టిఫికెట్లు, మెమొంటోలు,తీసుకున్న విద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ పి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమం పాఠశాల హెచ్ఎం ఎన్ శ్రీనివాసరావు యూకేజీ టీచర్స్ మరియు సుమారుగా 400 మంది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముక్కొలు చెక్ డ్యాం వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

**కిర్లంపూడి,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** కిర్లంపూడి మండలము ముక్కొల్లు గ్రామంలో చెక్ డ్యాం వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన కిర్లంపూడి పోలీసులు సిఐ వై.ఆర్.కె.శ్రీనివాస్ . ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు ముక్కొల్లు గ్రామంలో చెక్ డ్యాం వద్ద అనేక ప్రమాదాలు జరిగినవి ఈ ప్రమాదాలను ముందుగా గుర్తించి కిర్లంపూడి పోలీసు వారు జగ్గంపేట సిఐ వై ఆర్ కె. శ్రీనివాస్ తదితర సిబ్బంది ముక్కొల్లు గ్రామం వెళ్లి చెక్ డ్యాం వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలు అర్థం చేసుకొని ఇక్కడ ప్రమాదం జరగకుండా తగిన ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పటు చేసారు. దీన్ని గుర్తించి ఇక్కడకు ఎవరూ కూడా రాకుండా ప్రమాదాల బారి నుండి బయటపడాలని ప్రజలందరికీ ముఖ్యంగా యూత్ అబ్బాయిలకు అమ్మాయిలు గుర్తించి ఇది హెచ్చరిక బోర్డుగా ఏర్పటు చేయడమే కాకుండా ఇక్కడ జరుగుతున్న ప్రమాదాలను నివారించే తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు వారు హెచ్చరికలను చెక్ డ్యాం వద్ద బోర్డులు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సిఐ వై.ఆర్. కె. శ్రీనివాస్ కిర్లంపూడి పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టెన్నిస్ బాల్ క్రికెట్ టీమ్స్ ఎంపికలు




**మైలవరం,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** స్థానిక డా.లకిరెడ్డి హనిమిరెడ్డి స్టేడియం(మైలవరం)లో ఎన్టీఆర్ జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో బుధవారం ఎన్టీఆర్ జిల్లా అండర్ -19 బాల బాలికల టెన్నిస్ బాల్ క్రికెట్ జట్లను ఎంపిక చేయటం చేశారు. ఈ కార్యక్రమాన్ని స్టేడియం దాత డా.లకిరెడ్డి హనిమిరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఎంపిక చేసిన బాయ్స్ మరియు గర్ల్స్ టీమ్స్ తిరుమకా ఆక్స్ఫర్డ్ కాలేజీ , పిడుగురాళ్ళ , పల్నాడు జిల్లా లో 5 , 6 వ తేదీల లో జరగనున్న XII AP State under - 19 బాయ్స్ మరియు గర్ల్స్ టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ -2025 పాల్గొంటారని ఎన్టీఆర్ జిల్లా అండర్-19 టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి ఎస్. శ్రీకృష్ణ తెలియచేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించటానికి సహకరించిన లకిరెడ్డి హనిమిరెడ్డి , లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి , కాలేజ్ ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు లకు సంఘం కార్యదర్శి మరియు కోశాధికారి శ్రీకృష్ణ కృతజ్ఞతలు తెలియచేశారు. జట్లు ఎంపిక, ఇతర వివరముల కొరకు 8142143653 (ఎస్.సాయి కృష్ణ నెంబర్ ను సంప్రదించాల్సిందిగా కోరారు.

# చలివేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బోడె



**కంకిపాడు,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బుధవారం పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్, ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, సర్పంచ్ బాకీ రమణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మూడు సింహాల సెంటర్లోని రాచూరు చిరంజీవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాచూరు చంద్ర పేరు మీదుగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోడే మాట్లాడుతూ వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉష్ణోగ్రత త్రివర్త ఎక్కువగా ఉండటం వల్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసే దాహార్తి తీర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సూదిమెళ్ళ రవీంద్ర, పులి శ్రీను, రాజా, వెంకట్, విక్రం, జనసేన నాయకులు పులి కామేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బోడె



**కంకిపాడు,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బోడె ప్రసాద్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 12 లక్షల వ్యయంతో బస్టాండ్ ఎనకమాల ఉన్న గాంధీ పార్క్ అభివృద్ధి పనులు, 15 లక్షల వ్యయంతో అంబేద్కర్ నగరకు వెళ్లే ప్రధాన రహదారి విస్తరణతో పాటు సిసి రోడ్ నిర్మాణ పనులకు, డ్యూటీ పాక నుంచి హైవే వరకు సిసి రోడ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బోడె మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో కంకిపాడు గ్రామాన్ని కి నిధులు కేటాయించి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బాకి రమణ, ఉపసర్పంచ్ రాచూరి చిరంజీవి, ఎంపీపీ రాజ్యలక్ష్మి, కూటమి ప్రతినిధులు సూదిమెళ్ళ రవీంద్ర, పులి శ్రీను, రాజా, వెంకట్, బాకీ రాజు, చిట్టూరి కోటయ్య, రమేష్, పులి కామేశ్వరరావు ఎంపీడీవో అనూష కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పృథ్వీశ్వర స్వామిని అభిషేకించిన సూర్య కిరణాలు..



**చల్లపల్లి/అవనిగడ్డ,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** పృథ్వీశ్వర స్వామిని సూర్య కిరణాలు తాకాయి. చల్లపల్లి మండలం నడకుదురులో ద్వాపర యుగంతో విడదీయలేని అనుబంధం కలిగి ప్రాచీన శైవ క్షేత్రంగా భాసిల్లుతున్న నరకాసుర సంహార క్షేత్రం శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ పృథ్వీశ్వర స్వామి దేవస్థానం పశ్చిమ అభిముఖంగా ఉంటుంది. ఈ దేవస్థానంలో బుధవారం అరుదైన దృశ్యం సాక్షాత్కరించింది. బుధవారం సాయంత్రం సూర్యుడు అస్తమించే సమయంలో సూర్య కిరణాలు పృథ్వీశ్వర స్వామిని తాకాయి. పృథ్వీశ్వర స్వామిని సూర్య భగవానుడు తన కిరణాలతో అభిషేకిస్తున్నట్లుగా శ్వేతవర్ణ శివలింగంపై సూర్య కిరణాలు పూర్తి స్థాయిలో పడిన అరుదైన అద్భుతమైన దృశ్యాన్ని భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు.

# అన్నే కు అభినందనలు తెలిపిన కూటమి నాయకులు



**కంకిపాడు,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** మండలంలోని ఉప్పలూరు గ్రామానికి చెందిన టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మరియు సీనియర్ నాయకులు అన్నే ధనయకు ఇటీవల కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో పెనమలూరు నియోజకవర్గం లోని కంకిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అన్నే దనయ్య పేరును ప్రకటించడంతో మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు కార్యకర్తలు ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ధనయ్య మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ. రైతు సంక్షేమానికి పనిచేస్తానని పేర్కొన్నారు.

# వీరవల్లిలో ఘనంగా జరిగిన సురేంద్ర బెనర్జీ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** వీరవల్లి గ్రామ ప్రముఖులు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ ప్రెసిడెంట్ , వీరవల్లి సొసైటీ అధ్యక్షులుగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్న లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ జన్మదిన వేడుకలు బుధవారం వీరవల్లి లో వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని యువకులంతా కలసి కేక్ కట్ చేయించారు. పదిమందికి ఆదర్శంగా నిలిచి న సురేంద్ర మోహన్ బెనర్జీ ఆరోగ్యవంతంగా ఉండాలని అభిమానులు పలు దేవాలయాల్లో పూజలు చేశారు. 79 సంవత్సరాల వయసులోనూ ఉత్సాహంగా ఉండే సురేంద్ర మోహన్ బెనర్జీ అజాత శత్రువు అని పలువురు కొనియాడారు. స్వయంగా, ఫోన్ ద్వారా, ఫేస్ బుక్ ద్వారా పలువురు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# టిడి జనార్దన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బండే..



**కోడూరు,ఏప్రిల్ 2 (వార్తాప్రభ) :** మాజీ ఆప్కాబ్ చైర్మన్, మాజీ శాసనమండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఇన్చార్జ్ తొండెపు దశరథ జనార్ధన్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ జడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు. వీరితోపాటు మాజీ కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోగినేని సోమశేఖర రావు, ఐ టి డి పి కోడూరు మండల కోఆర్డినేటర్ వేములపల్లి రాజేష్, మందపాకల సాగునీటి సంఘం అధ్యక్షులు రవీంద్రబాబు క్లస్టర్ ఇంచార్జ్ కొక్కిలిగడ్డ జాన్వెల్సన్, మహమ్మద్ ఇమ్రాన్, బండే వెంకటేశ్వరరావు తదితరులు టీడీ జనార్ధన్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188